


ప్రజాస్పూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | ఆదివారం 1-11-2026 | సంపుటి - 31 | సంచిక - 158 | రూ : 4 | పేజీలు: 8

గెజిట్ నోటిఫికేషన్ లేకుండా

రిజిస్ట్రేషన్లు నిలిపేయొద్దు




- 11 ఏళ్ల వివాదంపై హైకోర్టు తీర్పు


హైదరాబాద్: గెజిట్ నోటిఫికేషన్ లేకుండా రిజిస్ట్రేషన్లను నిలిపివేసే అధికారం రిజిస్ట్రార్‌లకు లేదని హైకోర్టు తేల్చి చెప్పింది. కేవలం అధికారులు రాసిన అంతర్గత లేఖల ఆధారంగా రిజిస్ట్రేషన్లను నిలిపివేసే అధికారం లేదని పేర్కొంది. నల్గొండ జిల్లా చింతపల్లి గ్రామంలోని సర్వే నెం.556, 557, 558, 585లోని భూములకు రిజిస్ట్రేషన్ నిరాకరించడాన్ని సవాలు చేస్తూ 2015లో దాఖలైన 4 పిటిషన్లపై జస్టిస్ యారా రేణుక విచారణ చేపట్టి ఇటీవల తీర్పు వెలువరించారు. పిటిషనర్లు సమర్పించిన సెత్వార్, పహాణిలు, ఓఆర్‌సీ, ఎన్వోసీ, పట్టాదారు పాస్‌పుస్తకాల్లో వారి పేర్లు ఉన్నాయని, రెవెన్యూ రికార్డుల్లో విపరాలు కొన్ని తరువాయి 2లో

తెలంగాణలో

ఐదు రోజుల పాటు వర్షాలు

హైదరాబాద్: తెలంగాణలో ఐదు రోజులపాటు వర్షా లు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ వెల్లడించింది. అల్పపీడనం ప్రభావంతో రేపటి నుంచి 4వ తేదీ వరకు వర్షా లు కురవనున్నట్లు చెప్పింది. ఇవాళ సాయంత్రం ఉమ్మడి వరంగల్, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్‌తోపాటు యాదాద్రి భువనగిరి, సిద్దిపేట జిల్లాల్లో ఉరుములు మెరుపులు ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. నవంబర్ 2, 3 తేదీల్లో ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్ నగర్ జిల్లాలకు భారీ వర్ష సూచన ఉన్నట్లు తెలిపింది.







భారత నావిగేషన్ సామర్థ్యాలు

మరింత బలోపేతం...

- ఎన్‌వీఎస్-3 ఉపగ్రహం విజయవంతం పట్ల ఇస్రో శాస్త్రవేత్తలు, ఇంజినీర్లకు సీఎం రేవంత్‌రెడ్డి అభినందనలు

హైదరాబాద్ : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) జీఎస్ఎల్‌వీఎఫ్18 రాకెట్ ద్వారా ఎన్‌వీఎస్03 నావిగేషన్ ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించిన సందర్భంగా సీఎం ఎ. రేవంత్ రెడ్డి శనివారం ఇస్రో శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఉపగ్రహా న్ని నిర్దేశిత భూస్థిర కక్ష్యలోకి ప్రవేశపెట్టడం భారత నావిగేషన్ సామర్థ్యాలను మరింత బలోపేతం చేసే కీలక మైలురాయి అని ప్రశం సించారు. రవాణా, విమానయానం, సముద్ర నావిగేషన్, పర్యవేక్షణ, అత్యవసర సేవల వంటి కీలక రంగాల్లో ఎన్‌వీఎస్03 మెరుగైన సేవలు తరువాయి 2లో

ఇస్రో విజయఢంకా

శాస్త్రవేత్తలకు మోదీ ప్రశంసలు

- జీఎస్ఎల్వీ-ఎఫ్18 రాకెట్ ద్వారా ఎన్‌వీఎస్-03 ఉపగ్రహం విజయవంతం
- ఇస్రో శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు ప్రధాని మోదీ అభినందనలు
- స్వదేశీ నావిగేషన్ వ్యవస్థ 'నావిక్' బలోపేతం అవుతుందని వెల్లడి
- కీలక సాంకేతికతల్లో ఆత్మనిర్భరతకు ఈ ప్రయోగం దోహదపడుతుందని వ్యాఖ్య

2లో



సన్న బియ్యం గరిష్ఠ ధరలు ఖరారు!

- బీపీటీ, కేఎన్ఎం రూ.66..
- తెలంగాణ సోనా, ఆర్ఎన్ఆర్ రూ.74, హెచ్ఎంటీ, జేఎస్ఆర్ రూ.79..
- ఈ రేట్లకు అమ్మకపోతే కఠిన చర్యలు
- మిల్లర్లు, ట్రేడర్లకు పౌరసరఫరాల శాఖ స్పష్టీకరణ

హైదరాబాద్: అక్రమ నిల్వలు, కృత్రిమ కొరతతో బియ్యం ధరల్ని అడ్డగోలుగా పెంచుతున్న రైస్‌మిల్లర్లు, బియ్యం ట్రేడర్లను దారిలోకి తెచ్చేందుకు పౌరసరఫరాలశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. కొద్దిరోజులుగా అధికారులు తనిఖీలు చేస్తుండగా.. శనివారం నాడు రైస్‌మిల్లర్లు, ట్రేడర్లతో సమావేశమై వినియోగదారులకు అమ్మాల్సిన ధరల్ని ఖరారు చేసింది. అంతకు మించి ఎక్కువ రేట్లకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ప్రస్తుతం మేలు రకం సన్నాల్ని రూ.7580 నుంచి రూ.95 వరకు విక్రయిస్తున్నారు. ఈ వ్యవహారంపై పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం నిర్వహించిన సమావేశంలో బియ్యం ధరల్ని నియంత్రించేలా తనిఖీల్ని ముమ్మరం తరువాయి 2లో



తుపాను నష్టంపై

అమరావతిలో కేంద్ర బృందం సమీక్ష

- రాష్ట్రంలో ప్రాథమికంగా రూ.4764 కోట్ల నష్టం వాటిల్లినట్లు అధికారుల వెల్లడి
- విపత్తు నిర్వహణలో ఆర్టీజీఎస్, 'మన మిత్ర' పనితీరుపై కేంద్రం ప్రశంస
- తుపాను ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బృందం రెండు రోజుల పర్యటన


అర్నబ్ తుపాను కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర బృందం రాష్ట్రానికి చేరుకుంది. కేంద్ర హోం శాఖ సంయుక్త కార్యదర్శి చిత్తరంజన్ దాస్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల బృందం సచివాలయానికి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, ఇతర తరువాయి 2లో

ఢిల్లీ విషాదం

అగ్నికి నలుగురు బలి

- ఢిల్లీలోని మంగోల్పురిలో ఘటన
- చెప్పుల ఫ్యాక్టరీలో చెలరేగిన మంటల్లో నలుగురు మృతి
- మరో ఇద్దరికి తీవ్రగాయాలు, ఆరుగురిని కాపాడిన సిబ్బంది
- రబ్బరు కారణంగా మంటలు వేగంగా వ్యాపించాయని అంచనా
- ప్రమాద కారణాలపై పోలీసుల దర్యాప్తు ప్రారంభం 2లో





బంగ్లాదేశ్: భారత్ వ్యతిరేక నినాదాలు..

సర్కార్‌పై వెల్లువెత్తిన నిరసన

- బంగ్లాదేశ్‌లో మళ్లీ భారత్ వ్యతిరేక నినాదాలు
- తారిఖ్ రెహ్మాన్ ప్రభుత్వంపై ఎన్‌సీపీ నిరసన
- విద్యుత్ కోతలు, గ్యాస్ కొరతపై ప్రజాగ్రహం
- బంగ్లాదేశ్ హోం, ఇంధన మంత్రుల రాజీనామాకు డిమాండ్
- గంగా జలాల ఒప్పందంపై నహీద్ ఇస్లాం హెచ్చరిక

బంగ్లాదేశ్‌లో మరోసారి భారత్ వ్యతిరేక నినాదాలు మార్మోగాయి. దేశంలో పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, తరువాయి 2లో



మియాపూర్ భూములను కాపాడింది భారాస ప్రభుత్వమే

* **కాంగ్రెస్ సర్కార్..ఇప్పుడు వాటిని అమ్ముకోబోతోంది**
* **ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై స్పందించిన హరీశ్‌రావు**

హైదరాబాద్: మియాపూర్‌లోని 550 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడింది నాటి భారాస ప్రభుత్వమేనని ఆ పార్టీ శాసనసభాపక్ష ఉపనేత టి.హరీశ్‌రావు స్పష్టంచేశారు. సుప్రీంకోర్టులో పోరాడి కాపాడిన విలువైన భూములను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అమ్ముకోబోతోందని విమర్శించారు. శుక్రవారం దిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన విమర్శలపై హరీశ్‌రావు ఓ ప్రకటనలో స్పందించారు. ''మియాపూర్ భూ వివాదం 2003లోనే ఎస్ఎల్‌పీగా సుప్రీంకోర్టుకు చేరింది. 2013లో అది సివిల్ అప్పీల్‌గా మారింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత.. విలువైన భూమి ప్రభుత్వం చేజారిపోకుండా నాటి సీఎం కేసీఆర్ దృఢ నిశ్చయంతో వ్యవహరించారు. 2015లోనే సీనియర్ న్యాయవాది సి.ఎస్.వైద్యనాథన్‌ను ప్రత్యేకంగా నియమించారు. 2015 నుంచి 2023 వరకు భారాస ప్రభుత్వం ఈ భూముల పరిరక్షణకు అలుపెరగని న్యాయపోరాటం చేసింది. సమగ్ర ఆధారాలను సుప్రీంకోర్టు ముందు ఉంచింది. మియాపూర్ భూములపై తీర్పునకు అసలు పునాది.. 'ట్రినిటీ ఇన్ఫ్రావెంచర్స్ కేసు తీర్పే. ట్రినిటీ ఇన్ఫ్రావెంచర్స్ కేసులో 2023 జూన్ 15న తెలంగాణ ప్రభుత్వం విజయం సాధించింది. అప్పుడు అధికారంలో ఉన్నది భారాస ప్రభుత్వమే. ఆ తీర్పులోని చట్టపరమైన అంశాలే, నేటి తుది తీర్పునకు బలమైన ఆధారమయ్యాయి. ఈ వాస్తవాలను దాచిపెట్టి..తానే ఏదో సాధించినట్లు ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదం'' అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

నవంబరు 3న నాలుగు నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఫ్లాట్లకు లాటరీ

హైదరాబాద్: కోర్ అర్బన్‌లోని మరో నాలుగు నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఎల్ఐజీ ఫ్లాట్ల కేటాయింపు కోసం నవంబరు 3న డ్రా తీయనున్నట్లు హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ గౌతమ్ తెలిపారు. ముషీరాబాద్, ఎల్బీనగర్, చాంద్రాయణగుట్ట, గోషామహల్ నియోజకవర్గాల్లో ఇందిరమ్మ టవర్లలో ఫ్లాట్లకు డ్రా తీయనున్నారు. గతంలో 16 నియోజకవర్గాల్లో కేటాయించిన ఫ్లాట్లలో వివిధ కారణాలతో రద్దయిన వాటికి నవంబరు 4న మాప్ అప్ (చివరి దశ) లాటరీ తీయనున్నట్లు తెలిపారు. గతంలో 16 నియోజకవర్గాల్లో వచ్చిన దరఖాస్తుల్లో ఆయా నియోజకవర్గాల్లోనే లాటరీ నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేశారు. అయితే క్షేత్రస్థాయి పరిశీలనలో కొందరిని అనర్హులుగా గుర్తించగా.. మరికొందరు డబ్బులు చెల్లించలేదు. వివిధ కారణాలతో గతంలో కేటాయించిన ఇళ్లను రద్దు చేసి.. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారికి నవంబరు 4న లాటరీ ద్వారా కేటాయించనున్నారు.

ఢిల్లీ విషాదం: అగ్నికి నలుగురు బలి

దేశ రాజధాని ఢిల్లీలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. మంగోల్‌పురి ప్రాంతంలోని ఒక ఫ్యాక్టరీలో రాత్రి చోటుచేసుకున్న ఈ దుర్ఘటనలో నలుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. ఒక పాదరక్షల తయారీ పరిశ్రమ బేస్‌మెంట్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది 20 ఫైర్ ఇంజన్లతో ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఫ్యాక్టరీలో చిక్కుకున్న మరో ఆరుగురిని రెస్క్యూ టీమ్ సురక్షితంగా బయటకు తీసుకువచ్చింది. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఫ్యాక్టరీలో పాదరక్షల తయారీకి వినియోగించే రబ్బరు నిల్వలు భారీగా ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించాయని అధికారులు భావిస్తున్నారు. దట్టమైన పొగ కమ్ముకోవడంతో సహాయక చర్యలకు తీవ్ర అంతరాయం కలిగింది. ఈ ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ఇస్రో విజయఢంకా: శాస్త్రవేత్తలకు మోదీ ప్రశంసలు

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఖాతాలో మరో అద్భుత విజయం చేరింది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోటలో ఉన్న సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి జీఎస్ఎల్వీ ఎఫ్18 రాకెట్ ద్వారా ఎన్‌వీఎస్03 ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించింది. ఈ ప్రయోగం విజయవంతం కావడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇస్రో శాస్త్రవేత్తలు, ఇంజనీర్ల బృందాన్ని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో ఒక పోస్ట్ చేశారు. "జీఎస్ఎల్వీ ఎఫ్18 ద్వారా ఎన్‌వీఎస్03 ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు నా అభినందనలు. మన స్వదేశీ నావిగేషన్ వ్యవస్థ 'నావిక్'ను బలోపేతం చేయడంలో ఈ ప్రయోగం ఒక ముఖ్యమైన ముందడుగు" అని ఆయన పేర్కొన్నారు. అత్యాధునిక సామర్థ్యాలతో కూడిన ఈ ఉపగ్రహం, కీలక సాంకేతికతల్లో దేశం ఆత్మనిర్భరత సాధించేందుకు మరింత దోహదపడుతుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన నావిగేషన్ సేవలు అందించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. మన అంతరిక్ష శాస్త్రవేత్తల అంకితభావం, నైపుణ్యం దేశానికి గర్వకారణంగా నిలుస్తున్నాయని మోదీ కొనియాడారు. 'నావిగేషన్ విత్ ఇండియన్ కాన్‌స్టలేషన్' (నావిక్) అనేది భారత్ సొంతంగా అభివృద్ధి చేసుకున్న ప్రాంతీయ నావిగేషన్ వ్యవస్థ. అమెరికాకు చెందిన జీపీఎస్ తరహాలోనే ఇది పనిచేస్తుంది. దేశ భద్రత, రవాణా, విపత్తుల నిర్వహణ, పౌర సేవలు వంటి అనేక రంగాల్లో కచ్చితమైన పొజిషనింగ్, టైమింగ్ సేవలను అందించడం దీని లక్ష్యం. ప్రస్తుతం ప్రయోగించిన ఎన్‌వీఎస్03, నావిక్ కోసం రూపొందించిన రెండో తరం ఉపగ్రహాల్లో ఒకటి. ఇది నావిక్ వ్యవస్థకు మరింత శక్తిని అందించి, దాని సేవలను మరింత విస్తృతం చేయనుంది. ఈ ఉపగ్రహంలో స్వదేశీ పరిజ్ఞానంతో తయారుచేసిన అటామిక్ క్లాక్ ఉండటం విశేషం. ఈ విజయంతో అంతరిక్ష రంగంలో స్వావలంబన దిశగా భారత్ మరో కీలక ముందడుగు వేసినట్లయింది.

తుపాను నష్టంపై అమరావతిలో కేంద్ర బృందం సమీక్ష

అర్నబ్ తుపాను కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర బృందం రాష్ట్రానికి చేరుకుంది. కేంద్ర హోం శాఖ సంయుక్త కార్యదర్శి చిత్తరంజన్ దాస్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల బృందం సచివాలయానికి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు బృందానికి స్వాగతం పలికారు. అనంతరం సచివాలయంలోని ఆర్టీజీఎస్ (రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ) కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర బృందానికి, ఆర్టీజీఎస్ అధికారులు తుపాను నష్టంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రాథమిక అంచనాల ప్రకారం, తుపాను వల్ల రాష్ట్రానికి రూ.4764 కోట్ల నష్టం వాటిల్లిందని, 12 జిల్లాలు ప్రభావితమయ్యాయని తెలిపారు. ముఖ్యంగా కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విపత్తు నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానాలపై కేంద్ర బృందం ప్రత్యేక ఆసక్తి చూపింది. ముఖ్యంగా 'మన మిత్ర' వాట్సాప్ వేదిక ద్వారా ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని రియల్ టైమ్‌లో పరిష్కరించడాన్ని అధికారులు అభినందించారు. ఇదొక మంచి ప్రయత్నమని, ఇతర రాష్ట్రాలు కూడా ఇలాంటి విధానాన్ని అనుసరించేలా సూచిస్తామని కేంద్ర బృందం సభ్యులు పేర్కొన్నారు. ఈ బృందం నేటి నుంచి రెండు రోజుల పాటు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించనుంది. క్షేత్రస్థాయిలో నష్టాన్ని పరిశీలించిన తర్వాత కేంద్రానికి నివేదిక సమర్పించనుంది. రాష్ట్రానికి అవసరమైన సాయం అందేలా చూస్తామని కేంద్ర బృందం హామీ ఇచ్చింది.

భారత నావిగేషన్ సామర్థ్యాలు మరింత బలోపేతం

హైదరాబాద్ : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) జీఎస్ఎల్వీఎఫ్18 రాకెట్ ద్వారా ఎన్‌వీఎస్03 నావిగేషన్ ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించిన సందర్భంగా సీఎం ఎ. రేవంత్ రెడ్డి శనివారం ఇస్రో శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఉపగ్రహాన్ని నిర్దేశిత భూస్థిర కక్ష్యలోకి ప్రవేశ పెట్టడం భారత నావిగేషన్ సామర్థ్యాలను మరింత బలోపేతం చేసే కీలక మైలురాయి అని ప్రశంసించారు. రవాణా, విమానయానం, సముద్ర నావిగేషన్, పర్యవేక్షణ, అత్యవసర సేవల వంటి కీలక రంగాల్లో ఎన్‌వీఎస్03 మెరుగైన సేవలు అందించనుందని పేర్కొన్నారు. ఈ విజయం యావత్ దేశానికి గర్వకారణమని, భవిష్యత్తులో ఇస్రో మరిన్ని విజయాలు సాధించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

గెజిట్ నోటిఫికేషన్ లేకుండా రిజిస్ట్రేషన్లు నిలిపేయొద్దు

హైదరాబాద్: గెజిట్ నోటిఫికేషన్ లేకుండా రిజిస్ట్రేషన్‌లను నిలిపివేసే అధికారం రిజిస్ట్రార్‌లకు లేదని హైకోర్టు తేల్చి చెప్పింది. కేవలం అధికారులు రాసిన అంతర్గత లేఖల ఆధారంగా రిజిస్ట్రేషన్‌లను నిలిపివేసే అధికారం లేదని పేర్కొంది. నల్గొండ జిల్లా చింతపల్లి గ్రామంలోని సర్వే నెం.556, 557, 558, 585లోని భూములకు రిజిస్ట్రేషన్ నిరాకరించడాన్ని సవాలు చేస్తూ 2015లో దాఖలైన 4 పిటిషన్‌లపై జస్టిస్ యారా రేణుక విచారణ చేపట్టి ఇటీవల తీర్పు వెలువరించారు. పిటిషనర్లు సమర్పించిన సెత్వార్, పహాణిలు, ఓఆర్‌సీ, ఎన్వోసీ, పట్టాదారు పాస్‌పుస్తకాల్లో వారి పేర్లు ఉన్నాయని, రెవెన్యూ రికార్డుల్లో వివరాలు కొన్ని భిన్నంగా ఉన్నాయని, అయితే కేవలం అంతర్గత లేఖల ద్వారా రిజిస్ట్రేషన్‌లు నిలిపివేయడం సరికాదన్నారు. రిజిస్ట్రేషన్‌ల చట్టంలోని సెక్షన్ 22ఎ కింద నిషేధిత ఆస్తులుగా పరిగణించాలంటే చట్టం నిర్దేశించిన ప్రక్రియను అనుసరించాల్సిందేనన్నారు. గెజిట్ నోటిఫికేషన్ ప్రచురించకుండా దేవాదాయశాఖ అధికారులు రాసిన లేఖల ఆధారంగా రిజిస్ట్రేషన్‌లను తిరస్కరించడం చెల్లదన్నారు. అవి గట్టుపతి వెంకటేశ్వర స్వామి ఆలయానికి చెందిన భూములని దేవాదాయశాఖ భావిస్తే దేవాదాయశాఖ ట్రైబ్యునల్‌ను ఆశ్రయించి హక్కులు పొందొచ్చని పేర్కొన్నారు. అయితే భూములపై హక్కులను ఈ కోర్టు నిర్ణయించజాలదని, నోటిఫికేషన్ జారీ చేయకుండా నిషేధిత జాబితాలో చేర్చకుండా రిజిస్ట్రేషన్‌లను నిరాకరించడం చెల్లదని మాత్రమే స్పష్టం చేస్తున్నట్లు తీర్పులో పేర్కొన్నారు. చట్టప్రకారం ఇతర అన్ని ఆధారాలున్నట్లయితే రిజిస్ట్రేషన్‌లను కొనసాగించాలంటూ రిజిస్ట్రార్‌కు ఆదేశాలు జారీ చేశారు.

బంగ్లాదేశ్: భారత్ వ్యతిరేక నినాదాలు.. సర్కార్‌పై వెల్లువెత్తిన నిరసన

బంగ్లాదేశ్‌లో మరోసారి భారత్ వ్యతిరేక నినాదాలు మార్మోగాయి. దేశంలో పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ కోతలు, ఇంధనం, గ్యాస్ కొరతపై ప్రధాని తారిఖ్ రెహ్మాన్ నేతృత్వంలోని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు వెల్లువెత్తాయి. హోం, ఇంధన శాఖల మంత్రులు రాజీనామా చేయాలని పార్టీ నేతలు డిమాండ్ చేశారు. ఈ ఆందోళనల్లో భాగంగా నేషనల్ సిటిజన్ పార్టీ (ఎన్‌సీపీ) నిర్వహించిన భారీ ర్యాలీలో భారత్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఢాకాలోని నేషనల్ మ్యూజియం ఎదుట శుక్రవారం ఈ ర్యాలీ నిర్వహించారు. ఎన్‌సీపీ కన్వీనర్ నహీద్ ఇస్లాం నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో వేలాది మంది పాల్గొన్నారు. 'ఢిల్లీ కాదు.. ఢాకా' అంటూ నేతలు నినాదాలు చేయగా, సభకు హాజరైనవారు 'ఢాకా.. ఢాకా' అంటూ స్పందించినట్లు సామాజిక మాధ్యమాల్లో ప్రచారమైన వీడియోలు చూపించాయి. 2024లో షేక్ హసీనా ప్రభుత్వాన్ని గద్దె దించిన విద్యార్థుల ఉద్యమం నుంచి ఎన్‌సీపీ ఆవిర్భవించింది. ర్యాలీలో నహీద్ ఇస్లాం భారత్‌పై ఆరోపణలు చేశారు. బంగ్లాదేశ్‌కు వ్యతిరేకంగా భారత్ కుట్రలు చేస్తోందని, సరిహద్దుల్లో హత్యలు జరుగుతున్నాయని ఆరోపించారు. అసోం, పశ్చిమ బెంగాల్‌లో ముస్లింలపై వేధింపులు జరుగుతున్నాయని, ఢిల్లీలో మసీదులను కూల్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని కూడా పేర్కొన్నారు. అయితే, ఈ ఆరోపణలకు ఆధారాలను ఆయన చూపలేదని కథనం వెల్లడించింది. గంగా జలాల ఒప్పందాన్ని న్యాయంగా పునరుద్ధరించకపోతే మరోసారి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. భారత్‌బంగ్లాదేశ్ మధ్య కుదిరిన 30 ఏళ్ల గంగా జలాల ఒప్పందం ఈ ఏడాది డిసెంబరుతో ముగియనుంది. బంగ్లాదేశ్‌లో గత కొన్ని నెలలుగా ఇంధన సంక్షోభం తీవ్రతరమైంది. మధ్యప్రాచ్యంలో నెలకొన్న పరిణామాల కారణంగా ఇంధన సరఫరాకు అంతరాయాలు ఏర్పడ్డాయి. బంగ్లాదేశ్ తన చమురు అవసరాల్లో 90 శాతానికి పైగా, గ్యాస్ అవసరాల్లో 30 శాతం దిగుమతులపైనే ఆధారపడుతోంది. విద్యుత్ కోతలతో వస్త్ర పరిశ్రమల్లో ఉత్పత్తి కూడా దెబ్బతింటోంది. 2026లో ద్రవ్యోల్బణం సుమారు 8.5 శాతంగా ఉండటంతో ప్రజలపై ధరల భారం పెరిగింది. గత ఏడాదితో పోలిస్తే మరో 21 లక్షల మంది పేదరికంలోకి వెళ్లినట్లు ప్రపంచ బ్యాంకు నివేదిక వెల్లడించింది. ఈ పరిస్థితులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని నహీద్ ఇస్లాం డిమాండ్ చేశారు. హోం మంత్రి సలాహుద్దీన్ అహ్మద్, ఇంధన మంత్రి ఇక్బాల్ హసన్ మహమూద్ రాజీనామా చేయాలని కోరారు. వారు పదవుల నుంచి తప్పుకోకపోతే దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టి, ప్రధాని తారిఖ్ రెహ్మాన్ నివాసాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. దేశీయ సమస్యలపై మొదలైన ఈ నిరసనల్లో భారత్ వ్యతిరేక నినాదాలు కూడా వినిపించడం ఇరు దేశాల మధ్య ఇప్పటికే ఒడుదొడుకులకు లోనైన సంబంధాలపై మరోసారి చర్చకు దారితీసింది.

భారత్‌లో ఇళ్ల కొనుగోలుకు ఎన్ఆర్ఐల ఆసక్తి.. టాప్5 నగరాలివే!

విదేశాల్లో స్థిరపడిన భారతీయులు (ఎన్ఆర్ఐలు) స్వదేశంలో ఇళ్లు, స్థిరాస్తులు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. గతంలో పెట్టుబడి, ఆస్తి విలువ పెరుగుదలే ప్రధాన లక్ష్యాలుగా ఉండగా.. ఇప్పుడు అద్దె ఆదాయం, మెరుగైన నిర్మాణ నాణ్యత, రవాణా సౌకర్యాలు, వైద్య సేవలు వంటి అంశాలకూ ప్రాధాన్యం ఇస్తున్నారు. తల్లిదండ్రులకు సౌకర్యవంతమైన నివాసం ఏర్పాటు చేయాలన్న ఆలోచన కూడా వారి నిర్ణయాలను ప్రభావితం చేస్తోంది. ఈ నేపథ్యంలో ముంబై, బెంగళూరు, ఢిల్లీఎన్‌సీఆర్, పుణే, హైదరాబాద్ నగరాలు ఎన్ఆర్ఐల దృష్టిని ఆకర్షిస్తున్నాయని నివేదికలు వెల్లడిస్తున్నాయి.

విదేశాల్లో స్థిరపడిన భారతీయులు (ఎన్ఆర్ఐలు) స్వదేశంలో ఇళ్లు, స్థిరాస్తులు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. గతంలో పెట్టుబడి, ఆస్తి విలువ పెరుగుదలే ప్రధాన లక్ష్యాలుగా ఉండగా.. ఇప్పుడు అద్దె ఆదాయం, మెరుగైన నిర్మాణ నాణ్యత, రవాణా సౌకర్యాలు, వైద్య సేవలు వంటి అంశాలకూ ప్రాధాన్యం ఇస్తున్నారు. తల్లిదండ్రులకు సౌకర్యవంతమైన నివాసం ఏర్పాటు చేయాలన్న ఆలోచన కూడా వారి నిర్ణయాలను ప్రభావితం చేస్తోంది. ఈ నేపథ్యంలో ముంబై, బెంగళూరు, ఢిల్లీఎన్‌సీఆర్, పుణే, హైదరాబాద్ నగరాలు ఎన్ఆర్ఐల దృష్టిని ఆకర్షిస్తున్నాయని నివేదికలు వెల్లడిస్తున్నాయి.

ముంబై, బెంగళూరుకు ప్రత్యేక ఆదరణ

దేశ ఆర్థిక రాజధాని ముంబైలో అంతర్జాతీయ విమాన సదుపాయాలు, విస్తరిస్తున్న మౌలిక వసతులు, వివిధ ధరల్లో అందుబాటులో ఉన్న నివాస గృహాలు ఎన్ఆర్ఐలను ఆకర్షిస్తున్నాయి. ముంబై మెట్రోపాలిటన్ రీజియన్‌లో కొత్త ప్రాంతాలు అభివృద్ధి చెందుతుండటంతో సంప్రదాయ ఖరీదైన ప్రాంతాలకు బయట కూడా కొనుగోలు అవకాశాలు పెరుగుతున్నాయి. ఐటీ రంగానికి కేంద్రంగా ఉన్న బెంగళూరులో వైట్‌ఫీల్డ్, సర్జాపూర్, ఉత్తర బెంగళూరు ప్రాంతాలపై కొనుగోలుదారులు ఆసక్తి చూపిస్తున్నారు.

సన్న బియ్యం గరిష్ఠ ధరలు ఖరారు!

హైదరాబాద్: అక్రమ నిల్వలు, కృత్రిమ కొరతతో బియ్యం ధరల్ని అడ్డగోలుగా పెంచుతున్న రైస్‌మిల్లర్లు, బియ్యం ట్రేడర్లను దారిలోకి తెచ్చేందుకు పౌరసరఫరాలశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. కొద్దిరోజులుగా అధికారులు తనిఖీలు చేస్తుండగా.. శనివారం నాడు రైస్‌మిల్లర్లు, ట్రేడర్లతో సమావేశమై వినియోగదారులకు అమ్మాల్సిన ధరల్ని ఖరారు చేసింది. అంతకు మించి ఎక్కువ రేట్లకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ప్రస్తుతం మేలు రకం సన్నాల్ని రూ.7580 నుంచి రూ.95 వరకు విక్రయిస్తున్నారు. ఈ వ్యవహారంపై పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం నిర్వహించిన సమావేశంలో బియ్యం ధరల్ని నియంత్రించేలా తనిఖీల్ని ముమ్మరం చేయాలన్నారు. బీపీటీ బియ్యం ధరను కిలోకు రూ.66 మించకుండా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. ఈ నేపథ్యంలో కమిషనర్ బీఫెన్ రవీంద్ర సూచనల మేరకు పౌరసరఫరాలశాఖ డైరెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌లాల్ మిల్లర్లు, ట్రేడర్లతో సమావేశమయ్యారు. ''దేశంలో వరిసాగు, దిగుబడి, సేకరణలో ముందున్న తెలంగాణలో బియ్యం ధరలు తక్కువగా ఉండాలి కానీ..భారీగా పెరగడం ఏమిటి? మిల్లర్లు, హోల్‌సేల్, రిటైల్‌ట్రేడర్లు ఎవరికెంత మార్జిన్లు ఉండాలో చూసుకోండి..వినియోగదారులకు మాత్రం ప్రభుత్వం నిర్ణయించిన ధరకే అమ్మాలి.అంతకుమించి వసూలు చేస్తే చర్యలు చాలా కఠినంగా ఉంటాయి'' అని డైరెక్టర్ తేల్చిచెప్పారు.

ధరలను దుకాణాల్లో ప్రదర్శించాలి

వినియోగదారులకు విక్రయించే ఆరు రకాల సన్నబియ్యం గరిష్ఠ ధరల్ని నిర్ణయించిన పౌరసరఫరాలశాఖ ఇదే విషయాన్ని సమావేశంలో మిల్లర్లు, ట్రేడర్లకు స్పష్టం చేసింది. హెచ్ఎంటీ, జేఎస్ఆర్ రూ.79(కిలోకు), ఆర్ఎన్ఆర్, తెలంగాణ సోనా రూ.74, బీపీటీ, కేఎన్ఎం కిలో రూ.66కు విక్రయించాలంది. నిర్ణయించిన ధరలను అన్ని దుకాణాల్లో ప్రదర్శించాలని పేర్కొంది.

* **420తో పాటు నిత్యావసర వస్తువుల చట్టం కేసులు**

పౌరసరఫరాలతో పాటు సంబంధిత శాఖల అధికారులు శనివారం హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి ప్రాంతంలోని బియ్యం దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు.

కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎన్నికైన పక్కీరు వంశీదర్ రెడ్డికి ఘన సన్మానం

- దేప శ్యాంసుందర్ ముదిరాజ్



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మండలం దండు మల్కాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శిగా పక్కీరు వంశీదర్ రెడ్డి ఎన్నికైన విషయం విధితమే. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ దేప శ్యాంసుందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పక్కీరు వంశీధర్ రెడ్డిని శనివారం శాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సుక్క రవీందర్, ఉప సర్పంచ్ మీసాల నర్సింహ్మ, వార్డు సభ్యులు ఈడ్ల ఇంద్రసేన యాదవ్, అత్తపురం సంతోష అంజిరెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బుర్ర శివకుమార్ గౌడ్, యువజన కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు పక్కీరు వంశీదర్ రెడ్డి, దేవాలయం డైరెక్టర్లు బోంతల యువరాజు, దౌడి లింగస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దౌడి వేంకటేష్, గాలబ్ ఖాన్, బాబా చేపురి మహేష్, మల్కాజిగిరి నర్సింహ్మ, సుంకరి రమేష్, బుర్ర విజయ్ కుమార్ గౌడ్, సిలి వేరు బాలయ్య, బద్దుల నర్సింహ్మ, దౌడి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

అయిదు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి

*** కలెక్టర్ కు మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డీ వినతి**



ప్రజాస్ఫూర్తి,భైంసా :ముథోల్ నియోజకవర్గంలోని బాసర, ముథోల్, తానూర్,లోకేశ్వరం,నర్సాపూర్ (జి) మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి రైతులకు తగిన న్యాయం చేయాలని మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి కోరారు. ఈ మేరకు శనివారం నిర్మల్ జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎల్‌నినో ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ఆయా మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని కోరారు.రైతులకు పంట నష్టపరిహారంతో పాటు ఇన్‌పుట్ సబ్సిడీ, ప్రభుత్వం అందించే ఇతర సహాయ సదుపాయాలను కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా తాగునీటి అవసరాల కోసం బోర్లు మంజూరు చేయాలని, పశువులకు సరిపడా మేత సౌకర్యం కల్పించాలని కలెక్టర్‌ను కోరారు. నియోజకవర్గంలోని రైతులు, గ్రామీణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు చేపట్టాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

పంతంగిలో ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో యువ జన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బోయ సంపత్ ఆధ్వర్యంలో భారతరత్న, మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం బోయ సంపత్ మాట్లాడుతూ మొట్టమొదటి దేశ మహిళా ప్రధానమంత్రిగా, ఉక్కు మహిళగా దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయ వెంకట్, రామాలయ కమిటీ చైర్మన్ కడగంచి జనార్ధన్, శనిగెల గుట్ట దేవాలయ కమిటీ చైర్మన్ చింతల దేవరాజ్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కడగంచి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాజుల అంజయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయ యాదయ్య, రామాలయం డైరెక్టర్ రత్నం గాలిం, బోయ ఆనంద్, బోయ శ్రీకాంత్, బోయ అరవింద్, బోయ మంకయ్య, కడగంచి శ్రీశైలం, జాజుల సదయ్య, అంతటి రవి, బోయ చింటూ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ సిఐ సతీష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ సీఐగా సతీష్ రెడ్డి ఇటీవల బాధ్యతలు చేపట్టారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఐ సతీష్ రెడ్డిని బిఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో 4వ వార్డు కౌన్సిలర్ ఊదరి యాదయ్య, 15వ వార్డు కౌన్సిలర్ గడ్డం ఇందిరా రాజారత్నంలు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందజేసి స్వాగతం పలికారు. శాలువాతో ఘనంగా సత్కరించారు.

సామినేని రామారావు హత్య కేసులో నిజమైన నిందితులను శిక్షించాలి

*** సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**

ప్రజాస్ఫూర్తి ,కొత్తగూడెం :కొత్తగూడెం పట్టణంలోని సిపిఎం జిల్లా కార్యాలయం. స్థానిక మంచికంటి భవనంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు అధ్యక్షతన జరిగిన సామినేని రామారావు ప్రధమ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు . ముందుగా సామినేని రామారావు చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం రాష్ట్ర నాయకులు సామినేని రామారావును హత్య చేసి సంవత్సరం గడుస్తున్న నిందితులను



గుర్తించి వారిని శిక్షించడంలో ఖమ్మం పోలీస్ యంత్రాంగం నిందితులకు తొత్తుగా వ్యవహరిస్తుందని ఆరోపించారు.అసలు రామారావు హత్యకు కారణమైన దోషులు కుటుంబం ఫిర్యాదు చేసిన వ్యక్తులపై విచారణ చేయకుండా వేరొక కేసులో కోర్టు వాయిదాకి వచ్చిన ముద్దాయిలను అక్కడికక్కడే పోలీస్ స్టేషన్ తీసుకెళ్లి వారే దోషులని మసిబూసి మారేడు కాయ చేశారని ఆరోపించారు. ఖమ్మం సీపీ సునీల్ దత్ అధికార పార్టీకి అండగా ఉంటూ దోషులను కాపాడే ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారు. పేదలు ,వ్యవసాయ కార్మికులు , రైతాంగ సమస్యలపై నికరంగా పోరాడుతూ ఆయన ఆశయాన్ని ముందుకు తీసుకుపోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏజే రమేష్ , అన్నవరపు సత్యనారాయణ , బ్రహ్మచారి, రేపాకుల శ్రీనివాస్ ,జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ, భూక్యా రమేష్ కార్పొరేటర్ శ్రావణి ,తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ మళ్లీ సీఎం కావాలంటూ... రాజన్న సన్నిధికి బీ ఆర్ ఎస్ వి పాదయాత్ర

ప్రజాస్ఫూర్తి, సిరిసిల్ల : తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ బీ ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు సిరిసిల్ల నుంచి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయం వరకు పాదయాత్ర చేపట్టారు. సిరిసిల్ల పట్టణంలోని నేతన్న చౌరస్తా వద్ద జై కేసీఆర్ నినాదాల మధ్య రవి గౌడ్ యాత్రను శనివారం ప్రారంభించారు. కేసీఆర్ చిత్రపటాన్ని చేతబట్టి, గులాబీ కండువాలు ధరించిన యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుడు కేసీఆర్ అని, రైతుబంధు, దళితబంధు వంటి పథకాలతో ప్రజలకు అండగా నిలిచారని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ప్రజలు



ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర అభివృద్ధి కొనసాగి ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఆకాంక్షతోనే రాజన్న దర్శనానికి పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. వేములవాడ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని, మళ్లీ ముఖ్యమంత్రి కావాలని రాజన్నను ప్రార్థించనున్నట్లు వెల్లడించారు. ఈ యాత్రలో నాయకులు మట్టి శ్రీనివాస్, సదుల శేఖర్, కల్యాడపు వినయ్, గజుల రిషిత్, బసాని అనీష్ కుమార్, కసర్ల మణిశర్మ, కోయేటి జశ్వంత్, కంకణాల సాయి తేజ, తన్నీరు నవనీత్, కంభోజి హర్షిత్, అన్నడి సాత్విక్, చిలువేరి రాంచరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయడంఖా మోగించడం ఖాయం

*** ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయడంఖా మోగించడం ఖాయం**

గరిడేపల్లి ,ప్రజాస్ఫూర్తి:నల్గొండ, ఖమ్మం, వరంగల్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పొనుగోడు గ్రామములో బీఆర్ఎస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు కార్యక్రమానికి విశేషస్పందన రావడం జరిగిందన్నారు. ఓటర్ నమోదు కార్యక్రమంలో వచ్చిన అప్లికేషన్లు ఆన్లైన్ చేయించి గెజిటెడ్ ఆఫీసర్ సంతకం చేయించి తాసిల్దార్ కార్యాలయంలో సంబంధిత అధికారికి అందజేశామని బిఆర్ఎస్ మాజీ మండల అధికార ప్రతినిధి రామ్



సైదులు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టభద్రులందరూ స్వచ్ఛందగా వచ్చి దరఖాస్తులు ఇవ్వడం జరిగిందన్నారు. పట్టభద్రులు రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు పట్టభద్రులు బ్రహ్మ రథం పడుతున్నారన్నారు. తెలంగాణ ప్రజలను నమ్మించి గొంతు కోసిన ఈ దుర్మార్గపు కాంగ్రెస్ పార్టీకి గోరి కట్టే రోజులు దగ్గేర పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బిల్లా వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్లు అనంతు కరుణాకర్ గౌడ్, రామ్ మధు, నందిపాటి నరహరి, రామ్ సతీష్, పొలంపల్లి మహా ఆంజనేయులు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు పెంచండి పర్యావరణాన్ని కాపాడండి

మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: రణధీర్,నిహారికల వివాహం సందర్భంగా హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపి గులాబీ మొక్కను బహుకరించారు.ఈ సందర్భంగా దైద వెంకన్న మాట్లాడుతూ,పొంచి ఉన్న పర్యావరణ ముప్పు నుంచి మనల్ని మనమే కాపాడుకోవాలని అన్నారు.ప్రభుత్వాలు అధికార దాహంతో హామీలు ఇస్తున్నాయే తప్ప,ప్రజల ఆరోగ్యం కోసం పర్యావరణ పరిరక్షణపై దృష్టి పెట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఇంటి ముందు రెండు మొక్కలు నాటాలని,రెండు ఇంకుడు గుంతలు తీయాలని సూచించారు.ఒకటి వర్షపు నీటి కోసం,రెండోది వాడిన నీటి కోసం తీయాలని, మురికి నీటిని డ్రైనేజీకి పంపవద్దని అన్నారు.ఒకప్పుడు



40 శాతం ఉన్న అడవులు నేడు 21 శాతానికి పడిపోయాయని అన్నారు. పసిఫిక్ మహాసముద్రంలో తీవ్ర ఎల్ నినో ప్రభావంతో రుతుపవనాలు బలహీనపడి,తక్కువ వర్షపాతం,తీవ్ర కరువు, వడగాలులు వస్తాయని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారని తెలిపారు. దీని వల్ల రిజర్వాయర్లలో నీటి నిల్వలు అడుగంటి, భూగర్భ జలాలు పడిపోయి, పంటల దిగుబడి తగ్గుతుందని అన్నారు.కరెంటును జాగ్రత్తగా వాడుకోవాలని, అవసరం లేని బల్బులు, ఫ్యాన్లు,విద్యుత్ పరికరాలు,ఏసీల వాడకం తగ్గించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొమ్ముల బాబు,రిటైర్డ్ ఎమ్మార్వో రామనరసయ్య,చంద్రమౌళి,రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి లో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి: మండల పరిధి లోని గరిడేపల్లి లోఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవాన్ని గరిడేపల్లి మండల కేంద్రంలోని ఏఐటీయూసీ కార్యాలయం ముందు ఏఐటీసీ జెండాను ఎగర వేసుకోవడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి త్రిపురం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో ఏఐటీయూసీ కీలక పాత్ర పోషించిందని ఘనమైన చరిత్ర కలిగిన ఏఐటియుసికి లాలాజలపతిరావు జోహార్ లాల్ నెహ్రూ ఇవి గిరి సుభాష్ చంద్రబోస్ సరోజినీ నాయుడు భగత్ సింగ్ డాంగే ఇంద్రజిత్ గుప్తా బర్ధన్ గురుదాస్ గుప్తా వంటి గొప్ప నాయకులు నాయకత్వం వహించారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల పోరాడి సాధించుకున్న చట్టాలను నాలుగు కోడలుగా మార్చి హక్కులు లేకుండా చేస్తుందని యజమాన్యానికి అనుకూలంగా మార్చి హక్కులు లేకుండా చేసిందని ఆరోపించారు దేశంలో ఏర్పడిన మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీ నాటి నుంచి నేటి వరకు కార్మికుల హక్కుల కోసం నిరంతరం రాజీలేని సమస్యల పోరాటాలు చేసిందన్నారు కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేసి కనీస వేతనాలు ఉద్యోగ భద్రత కోసం రాబోయే కాలంలో రా జిలేని పోరాటాలు చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గరిడేపల్లి మండల అధ్యక్షుడు



ఎడవెల్లి వెంకటేశ్వర్లు భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రమేష్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కొత్తపల్లి రవి కార్మిక సంఘాల అధ్యక్షుడు పిట్ట గణేష్ ఏఐటీయూసీ వివిధ సంఘాల గుగులోతు రవి నాయక్ పిట్ట రామకృష్ణ కిరణ్ శేషయ్య నగరగంటి రవి వినయ్ తదితరులు పాల్గొన్నారు

శ్రామిక వర్గాల గళం గురుదాస్ దాస్ గుప్తా



ప్రజాస్ఫూర్తి ,కొత్తగూడెం :కొత్తగూడెం పట్టణంలోని సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరి భవన్ నందు సిపిఐ సీనియర్ నేత, ప్రముఖ పార్లమెంటేరియన్ గురుదాస్ దాస్ గుప్తా 7వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా మాట్లాడుతూ విద్యార్థి, యువజన ఉద్యమాల నుంచి రాజకీయాల్లోకి వచ్చిన దాస్ గుప్తా దాదాపు 17 ఏళ్లపాటు ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా అసంఘటిత కార్మికుల సంక్షేమానికి విశేష కృషి చేశారని , రాజ్యసభ, లోక్‌సభ సభ్యుడిగా రెండున్నర దశాబ్దాల పాటు పార్లమెంటులో ప్రజాసమస్యలపై గర్జిస్తూ, కార్పొరేట్ల పన్నుల ఎగవేతలకు వ్యతిరేకంగా రాజీలేని పోరు సాగించారని పేర్కొన్నారు. ప్రభుత్వాల ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని, దాస్ గుప్తా ఆశయ సాధనకు నేటి తరం పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నరాటి ప్రసాద్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, జి.వీరాస్వామి, కందుల భాస్కర్, గెద్దాడు నగేష్, వంగ వెంకట్, రమణమూర్తి, భూక్యా శ్రీనివాస్, మండల రాజేశ్వరరావు, లక్ష్మీనారాయణ, మాతంగి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

మెదక్ జిల్లా పోలీస్ క్రికెట్ టోర్నమెంట్‌లో యంగ్ స్టార్ టీం విజయం



నర్సాపూర్ (ప్రజాస్ఫూర్తి) : నర్సాపూర్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన మెదక్ జిల్లా పోలీస్ క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహంగా ముగిసింది. శనివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో సహారా ఇండియన్ టీం, యంగ్ స్టార్ టీం తలపడగా యంగ్ స్టార్ టీం విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది.అనంతరం నిర్వహించిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ సింగ్, డీఎస్పీ నరేందర్ గౌడ్, సీఐ రంగ కృష్ణ, ఎస్ఐ రంజిత్ రెడ్డి పాల్గొని విజేత యంగ్ స్టార్ టీంతో పాటు రన్నరప్ సహారా ఇండియన్ టీంకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ విక్రాంత్ సింగ్ మాట్లాడుతూ యువత మత్తు పానీయాలు, డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ ఉన్నత ఆశయాలతో ముందుకు సాగాలని సూచించారు. క్రీడల్లో రాణిస్తూ సమాజానికి, రాబోయే తరాలకు ఆదర్శంగా నిలవాలని యువతకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఇరు జట్ల క్రీడాకారులు, నర్సాపూర్ పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలు



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి:దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుకోవడం ప్రతి పౌరుడి కర్తవ్యమని, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలు నేటి తరానికి ఆదర్శమని జిల్లా ఎస్పీ డా. శబరీష్,ఐపీఎస్ అన్నారు.భారత తొలి ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఏబీ ఫంక్షన్ హాల్ లో జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. డీఎస్పీలు తిరుపతిరావు, శ్రీనివాస్,విజయ్ ప్రతాప్,పోలీసు అధికారులు, సిబ్బంది పుష్పాంజలి ఘటించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం తర్వాత వందలాది సంస్థానాలను భారత యూనియన్ లో విలీనం చేసి,అఖండ భారత నిర్మాణానికి పటిష్టమైన పునాదులు వేసిన మహనీయుడు సర్దార్ పటేల్ అని కొనియాడారు. ఆయన ప్రదర్శించిన దూరదృష్టి,ధైర్యం నేటి తరానికి స్ఫూర్తి దాయకమన్నారు. కుల,మత,ప్రాంతీయ భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బందితో జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు.

రైతుల సంక్షేమమే లక్ష్యంగా అగ్రిస్టాక్ టాస్క్ ఫోర్స్ కమిటీ పనిచేయాలి

*** జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



ప్రజాస్ఫూర్తి,భైంసా :రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని జిల్లా స్థాయి అగ్రిస్టాక్ టాస్క్ ఫోర్స్ కమిటీ సమన్వయంతో, సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి అగ్రిస్టాక్ టాస్క్ ఫోర్స్ కమిటీతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాల్లో డిజిటల్ విధానాలను అమలు చేస్తూ రైతులకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు.వ్యవసాయరంగానికి సంబంధించిన సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఆదేశించారు.ప్రభుత్వ వ్యవసాయ పథకాలు అర్హులైన రైతులందరికీ పారదర్శకంగా అందేలా చూడాలని స్పష్టం చేశారు.ప్రతి శాఖకు సమాచారం, గణాంకాల నిర్వహణ ఎంతో కీలకమని, అందువల్ల వ్యవసాయ సంబంధిత సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరించి, ఖచ్చితత్వంతో డేటాను నిర్వహించాలని సూచించారు. అగ్రిస్టాక్ ద్వారా వ్యవసాయ రంగంలో డిజిటల్ సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు వెంకట మాధవరావు, రాథోడ్ రమేష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుజాత, ఉద్యానవన శాఖ అధికారి రమణ, డీఆర్డీఓ విజయలక్ష్మి, సీపీఓ గంగారెడ్డి, డీసీఎస్ఓ రాజేందర్, డీవీఏహెచ్ఓ సురేష్, ఏడీ ల్యాండ్ సర్వే అండ్ రికార్డ్స్ విఠల్, ఎల్డీఎం రామ్ గోపాల్, వివిధ శాఖల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుపై దాడి.. కౌన్సిలర్‌పై కేసు నమోదు

భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి):విధి నిర్వహణలో జర్నలిస్టుపై దాడి చేసి, సెల్‌ఫోన్ ధ్వంసం చేసిన ఘటనలో 19వ వార్డు కౌన్సిలర్ కురిమిల్ల శ్రీనివాస్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు.రెడ్డి కాలనీకి చెందిన జర్నలిస్టు కుసుమ చంద్రశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అక్టోబర్ 30న క్రైమ్ నంబర్ 542/2026తో బీఎన్ఎస్‌లోని 296(బి), 115(2), 324(3), 351(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అక్టోబర్ 18న అర్ధరాత్రి డీజే వాహనం వద్ద జరిగిన గొడవను వీడియో చిత్రీకరిస్తుండగా కౌన్సిలర్ దాడి చేసి, సెల్‌ఫోన్‌లోని వీడియోలను తొలగించి ఫోన్‌ను ధ్వంసం చేశారని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారు.అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్‌పై ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేయడంపై జిల్లా జర్నలిస్టులు, జర్నలిస్టు సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల విధి నిర్వహణకు ఆటంకం కలిగించడం, దాడులకు పాల్పడటాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే ఐక్యంగా ఎదుర్కొంటామని హెచ్చరించారు.

వ్యాసరచన పోటీల విజేతలకు ఎస్పీ ప్రశంసాపత్రాలు



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, పోలీస్ సిబ్బంది, అధికారులకు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. సైబర్ నేరాలు, గంజాయి వంటి మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, మహిళలు, బాలల భద్రత, రోడ్డు భద్రతపై అప్రమత్తంగా ఉండాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి విక్రయాలు, సైబర్ నేరాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే నిర్భయంగా పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు.పోలీస్ అమరవీరుల త్యాగాలను, ప్రజల రక్షణ కోసం పోలీసులు అందిస్తున్న సేవలను స్మరించుకునే గొప్ప సందర్భం పోలీస్ ఫ్లాగ్ డే అని పేర్కొన్నారు. విజేతలు భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, వర్టికల్ డీఎస్పీ రెహమాన్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు



మల్కాజిగిరి, ప్రజాస్ఫూర్తి : భారతదేశ మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళగా పేరుగాంచిన స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా మల్కాజిగిరి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, పుష్పాలు సమర్పించి ఆమె చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశ రాజకీయ చరిత్రలో ఇందిరాగాంధీకి ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు. దేశ సమగ్రత, సమైక్యత, అభివృద్ధి కోసం ఆమె చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. దేశ ప్రధానమంత్రిగా ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకొని, దేశ అభివృద్ధికి తనదైన ముద్ర వేశారని తెలిపారు. ఆమె ఆశయ సాధనకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పిట్టల శ్రీనివాస్, శ్రీకాంత్ ముదిరాజ్, పార్థసారధి, సత్యమూర్తి, లక్ష్మి, శంకర్, శ్రీను, బాలరాజు తదితరులు పాల్గొని ఇందిరాగాంధీకి ఘనంగా నివాళులర్పించారు.

వలిగొండలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 42వ వర్ధంతి వేడుకలు



వలిగొండ , ప్రజాస్ఫూర్తి: వలిగొండ మండల కేంద్రంలో భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ 42వ వర్ధంతిని వలిగొండ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తిని సహదేవ గౌడ్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పోలేపాక జానకి రాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారతదేశానికి మొట్టమొదటి మహిళా ప్రధానిగా సేవలందించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి ,మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మైసూర్ ప్రవీణ్, పిఎసిఎస్ డైరెక్టర్ ఎమ్మ మల్లేశం, పాలకూర వెంకటేశం, కాసుల వెంకటేశం, గోదా అచ్చయ్య, కొండూరు సాయి, చిలుగురి సత్తిరెడ్డి ,రాచమల్ల తిరుపతి, దండ మల్లికార్జున, ఎదురుగట్ల బాల నరసింహ, జనగాం దశరథ, కీర్తి, రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులు పట్టబద్రుల ఎంఎల్ ఎసి ఎన్నికలలో ఓటరుగా నమోదు చేసుకోవాలి



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:సూర్యాపేట జిల్లా కోర్టు భవన సముదాయంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటర్ నమోదు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది మరియు వైస్ చైర్మన్ షఫి వుల్లా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ న్యాయవాదులు అందరూ ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓటర్లుగా నమోదు చేసుకోవాలని అన్నారు. నవంబర్ ఆరో తేదీ వరకు ఓటర్ నమోదుకు అవకాశం ఉంది కాబట్టి న్యాయవాదులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవాలని అన్నారు. జిల్లా కోర్టు నందు ఓటర్ నమోదు కేంద్రం ఏర్పాటుచేసిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రెటరీ తలమల్ల హసేను,గవర్నమెంట్ ప్లీడర్ ఎండి పరిదుద్దిన్, ఎస్ పిఎల్ ఎల్ ఆర్ ఎ టి జిపి దొరపల్లి రమేష్, ఎస్ పిఎల్ పోక్సో పిపి కోణం రఘురామయ్య, సీనియర్ న్యాయవాదులు సోమేశ్వర రావు, వసంత సత్యనారాయణ పిళ్లై, ఉయ్యాల నర్సింగరావు,కాకి రాంరెడ్డి, వీరేశ్ నాయక్, అనంతుల సందీప్, కొమ్ము తరుణ్, ప్రతిపాక రాధాకృష్ణ, పత్తిపాక జిస్మిత, ఉమాపతి, కారింగుల వెంకటేశ్వర్లు,పసల బాలరాజు, ప్రతాప రాజు,రాపర్తి సుభాష్ చంద్రబోస్,ఉపేంద్ర చారి, నవీన్, ఇంకా పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

రైతుల కష్టాలను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

*** సాగునీరు లేక కన్నీళ్లు పెడుతున్న రైతులు**
*** జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి**
*** మల్కిజ్ గూడలో ఎండిన పంటల పరిశీలన**



రంగారెడ్డి, ప్రజాస్ఫూర్తి : రైతుల కష్టాలను పట్టించుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని రంగారెడ్డి జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని యాచారం మండలం మల్కిజ్ గూడ గ్రామంలో ఎండిన పంటలను శనివారం టిఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలతో వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టబడిందన్నారు.రైతులు సాగునీరు, విద్యుత్ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారన్నారు. గతంలో కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లో కేసీఆర్ ప్రభుత్వం రైతులకు అండగా నిలిచిందన్నారు. సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుని నిరంతర విద్యుత్ సరఫరాతో వ్యవసాయానికి భరోసా కల్పించిందని గుర్తు చేశారు. అనంతరం 33 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి లాగ్ బుక్ ను పరిశీలించి విద్యుత్ కోతల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు విద్యుత్ కోతులతో ఇబ్బందులు కలగకుండా చూడాలని నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక ఎమ్మెల్యే రైతుల సమస్యలపై ఒక్కసారైనా విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించకపోవడం పై కిషన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి పంట నష్టపోయిన రైతులను ఆదుకొని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సత్తు వెంకటరమణారెడ్డి, రమేష్ గౌడ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ పర్యటనలకే సీఎం ప్రాధాన్యం.. రాష్ట్ర సమస్యలు గాలికి!

*** ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం**
*** మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి**



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర పాలనపై దృష్టి పెట్టకుండా ఢిల్లీ పర్యటనలు, రాజకీయ విమర్శలకే ప్రాధాన్యత ఇస్తున్నారని, ముఖ్యమంత్రి పదవిని కాపాడుకునేందుకే ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు.శనివారం భూపాలపల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మున్సిపాలిటీ పరిధిలోని 16, 28వ వార్డులు, రాంనగర్, సుభాష్‌కాలనీలకు చెందిన సుమారు 100 మంది యువకులు గండ్ర వెంకట రమణారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరువు నివారణలో ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవడంలో విఫలమైందని, కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతులపై నిర్లక్ష్యం కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.రానున్న వరంగల్ ఖమ్మంనల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులంతా నవంబర్ 6లోగా ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం నవంబర్ 22న హనుమకొండ కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహించనున్న స్వేరో ఆత్మీయ సమ్మేళనం పోస్టర్‌ను ఆవిష్కరించారు.కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి, ఓడిసిఎంఎస్ మాజీ చైర్మన్ రామస్వామి నాయక్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులకు ఖేత్ బచావో అభియాన్‌పై అవగాహన

*** ఎల్‌నినో నేపథ్యంలో తక్కువ నీటితో పండే పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి**



మేడ్చల్, (ప్రజాస్ఫూర్తి): రైతులు భూసారాన్ని పరిరక్షించుకుంటూ, సుస్థిర వ్యవసాయ పద్ధతులను పాటించాలని మండల వ్యవసాయ అధికారి మాధవ్ రెడ్డి సూచించారు. మేడ్చల్ మండలం ఘన్‌పూర్ గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమంలో రైతులకు నేల ఆరోగ్య పరిరక్షణ, భూసార పరీక్షల ప్రాముఖ్యత, సమతుల్య ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ భూసార పరీక్షల ఆధారంగా భూసార ఆరోగ్య కార్డుల్లో సూచించిన మోతాదుల మేరకే ఎరువులు వినియోగించాలని తెలిపారు. కేంద్రీయ ఎరువుల ప్రాధాన్యత, పంట అవశేషాల నిర్వహణ, సమగ్ర పోషక యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ, నీటి సంరక్షణ, పంటల వైవిధ్యీకరణ, ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులకు వివరించారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయ పద్ధతులను మార్చుకోవాల్సిన అవసరాన్ని వివరించారు.ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకుని తక్కువ నీటితో సాగు చేయగల పంటలు, స్వల్పకాలిక పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ముఖ్యంగా ఈ యాసంగి సీజన్‌లో వరి సాగుకు బదులుగా పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయల పంటల సాగు వైపు మొగ్గు చూపాలని కోరారు.రసాయన ఎరువులు, పురుగుమందులను అవసరానికి మించి వినియోగించకూడదని, భూసార పరీక్షల ఆధారంగా వ్యవసాయ శాఖ సిఫారసు చేసిన మోతాదుల్లోనే ఉపయోగించాలని సూచించారు.నేల ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సాగు ఖర్చులు తగ్గించుకోవడం, నీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవడం ద్వారా దీర్ఘకాలంలో వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చుకోవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాధవ్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు తేజస్విణి, విట్టల్ రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

విద్యార్థుల భద్రతపై పోలీసుల ప్రత్యేక దృష్టి

*** మహిళా భద్రత, బాలల హక్కులు, సైబర్ నేరాలపై అవగాహన**
*** వేధింపులకు గురైతే నిర్భయంగా ఫిర్యాదు చేయాలి: షీ టీం ఎస్సై స్వప్నకుమారి**



భూపాలపల్లి,(ప్రజా స్ఫూర్తి):విద్యార్థి దశ నుంచే మహిళా భద్రత, బాలల హక్కులు, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని పోలీసులు సూచించారు. విద్యార్థుల భద్రతే లక్ష్యంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్సార్ డీజే హైస్కూల్లో షీ టీం, భరోసా సంయుక్తంగా అవగాహన కార్యక్రమం నిర్వహించాయి.ఈ సందర్భంగా షీ టీం ఎస్సై స్వప్నకుమారి మాట్లాడుతూ.. బాలికలు, మహిళల రక్షణకు షీ టీం అందిస్తున్న సేవలను వివరించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై ప్రతి విద్యార్థికి అవగాహన ఉండాలని, బాలల హక్కులు, పోక్సో చట్టంపై తెలుసుకోవాలని సూచించారు. సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల ఫోన్ కాల్స్, అనుమానాస్పద లింకులు, ఓటీపీ వివరాల విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయవద్దని హెచ్చరించారు.గంజాయి వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మానవ అక్రమ రవాణా, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిసరాల్లో అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తిస్తే భయపడకుండా పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు.మహిళలు, బాలికలు వేధింపులకు గురైతే మౌనంగా ఉండకుండా నిర్భయంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో షీ టీం 8712658162, పోలీస్ అత్యవసర నంబర్ 112, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098ను సంప్రదించాలని తెలిపారు.అనంతరం విద్యార్థులు అడిగిన పలు సందేహాలను పోలీసులు నివృత్తి చేశారు. విద్యార్థుల భద్రత, బాలల హక్కుల పరిరక్షణకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, షీ టీం, భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని పిఎల్ డిమాండ్

మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి:విద్యారంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని పిఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఈదుల రామాంజనేయులు డిమాండ్ చేశారు. శనివారం హనుమంతునిగడ్డలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌లో జిల్లా ఇంచార్జ్ ఐనాల పరశురాములు అధ్యక్షతన జిల్లా విస్తృత సమావేశం జరిగింది.ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు ఈదుల రామాంజనేయులు, కన్వీనర్ చాతల్ల సదానందం హాజరయ్యారు. అంగన్ వాడీ నుంచి యూనివర్సిటీ వరకు మౌలిక వసతులు, బోధన సిబ్బంది కొరతతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని,ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకపోవడంతో ప్రైవేట్ సంస్థలు జీవో 5ను తుంగలో తొక్కి వేధిస్తున్నాయని అన్నారు.గురుకులాలను పట్టించుకునే నాథుడే లేడని అన్నారు.అనంతరం జిల్లా అధ్యక్షుడిగా ఏడేల్లి వెంకటేశ్ (మరిపెడ), అధికార ప్రతినిధిగా ఐనాల వెంకన్న (మరిపెడ), ఉపాధ్యక్షుడిగా ఈరెల్లి మల్లేష్ (గూడూరు), ప్రధాన కార్యదర్శిగా మునిగంటి కోమలి (నెల్లికుదురు) లతో కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది.ఈ కార్యక్రమంలో మోట్ల మౌనిక,శనిగరపు శ్రీనివాస్, తప్పెట్ల చాణక్య, ఇమ్మడి వెంకటేశ్వర్లు, మట్టే మధు,యాసారపు రేణుక తదితరులు పాల్గొన్నారు.

బాసర సరస్వతి అమ్మవారి దేవాలయంలో కీతవారిగూడెం భక్త బృందం చే భజన కార్యక్రమం



గరిడేపల్లి , ప్రజాస్ఫూర్తి: మండల పరిధిలోని కీతవారిగూడెంలోని శ్రీ సీతారామాంజనేయ భజన బృందం , శ్రీ వెంకటేశ్వర భజన బృందం మరియు శ్రీరామ భజన బృందాలచే రెండు తెలుగు రాష్ట్రాల భక్త రామదాసు భజన మండలి సొసైటీ అధ్యక్షులు మన్యసి సిద్దేశ్వర స్వామి వారి ఆదేశం ప్రకారం పై మూడు భజన బృందాలచే బాసర సరస్వతి అమ్మవారి పాద చందన భజన చేశారు. ఈ కార్యక్రమంలో భజన బృందాల అధ్యక్షులు గూడూరి తిరుపతయ్య ముత్తినేని రామయ్య జుట్టుకొండ నరసింహారావు , భజన బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఐక్యతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

*** ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు**



భూపాలపల్లి,(ప్రజా స్ఫూర్తి):భారతదేశ ఐక్యత, సమగ్రతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సింగరేణి భూపాలపల్లి ఏరియా జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి అన్నారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని శనివారం భూపాలపల్లి ఏరియాలో జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన జీఎం మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని సంస్థానాలను ఏకం చేసి జాతీయ సమగ్రతకు పటిష్టమైన పునాదులు వేసిన మహనీయుడు పటేల్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీజీఎం (ఫైనాన్స్) రాజేశ్వర్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యామ్ సుందర్, ఎన్విరాన్‌మెంట్ ఆఫీసర్ టి. పోషమల్లు, ఏరియా సర్వే ఆఫీసర్ శైలేంద్ర కుమార్, సీనియర్ ప్రోగ్రామర్ శంకర్, ఇంటక్ నాయకులు హుస్సేన్, భూపాలపల్లి సీఎంఓఏఐ అధ్యక్షుడు నజీర్‌తో పాటు వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

బాలల పరిరక్షణతోనే బంగారు భవిష్యత్తు

*** పాఠశాల స్థాయి నుంచే చట్టాలపై అవగాహన అవసరం: జడ్జి మహతి వైష్ణవి**



జయశంకర్ భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): బాలల హక్కులు, చట్టాలపై విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచే అవగాహన కల్పించాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి తాడూరు మహతి వైష్ణవి అన్నారు. శనివారం 'సురక్షిత్ బచ్‌పన్ అభియాన్'లో భాగంగా కాటారం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. పోక్సో నేరాలు, సైబర్ మోసాల నుంచి పిల్లలను రక్షించాలని, మొబైల్ ఫోన్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.కాటారం కేజీబీవీలో జడ్జి జి.అఖిల, గణపురం ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో డీఎస్పీ సూర్యనారాయణ, జిల్లా సంక్షేమ అధికారి మల్లేశ్వరి, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నారాయణ స్కూల్స్ ప్రీమియర్ గేమ్స్ ప్రారంభం



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ ఆసక్తి చూపుతూ ప్రతిభ చాటాలని ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు కే. అనుష, రవితేజ అన్నారు.శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంఎస్‌కే ప్రసాద్ క్రికెట్ స్టేడియంలో నారాయణ ప్రీమియర్ గేమ్స్‌ను వారు ప్రారంభించారు. ఈ పోటీల్లో కబడ్డీ, ఖోఖో, రన్నింగ్, చెస్, క్యారమ్స్ తదితర క్రీడల్లో ఉమ్మడి నల్గొండ జిల్లా కు చెందిన 8 టీములు పాల్గొన్నాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదలను పెంపొందిస్తాయని తెలిపారు. అనంతరం విజేతలకు మెమెంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో నారాయణ స్కూల్స్ జీఎం గోపాల్ రెడ్డి, డీజీఎం రమణ రెడ్డి, ఏజీఎం రమేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ నవనీత, హరిత, సంజీవ్ కుమార్, నరేష్, దివ్య, సైదులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై నాన్చుడు ధోరణి తగదు!

*** అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రత్యేక జీవో ద్వారా స్థలాలు కేటాయించాలి**

*** ప్రభుత్వ తీరు పై టీడబ్ల్యూజేఎఫ్ ఆగ్రహం**



ప్రజాస్ఫూర్తి,ఖమ్మం జిల్లా: రాష్ట్రంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపుపై ప్రభుత్వం అనుసరిస్తున్న జాప్యపు వైఖరిని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) తీవ్రంగా తప్పుబట్టింది. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ స్థలాలు కేటాయించేలా ప్రత్యేక జీవో జారీ చేయాలని డిమాండ్ చేసింది.ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల హామీ అమలుకు నోచుకోలేదని విమర్శించారు. గతంలో జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ సభ్యులకు నిజాంపేటలో కేటాయించిన 32 ఎకరాల భూమిని పోలీసులు, రెవెన్యూ అధికారుల ద్వారా ప్రభుత్వం స్వాధీనం చేసుకొని సీల్ వేయించడం ఏమిటని వారు ప్రశ్నించారు.గత 18 ఏళ్ల క్రితం ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు చెల్లించి ఇళ్ల స్థలాల కోసం ఇంతకాలం ఎదురుచూస్తున్న జేఎన్‌జేహౌసింగ్ సొసైటీ సభ్యులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో నిజాం పేటలో సర్వే నంబర్ 332లో 32 ఎకరాలు, పేట్ బషీరాబాద్ సర్వే నెంబర్ 25/2 లో 38 ఎకరాల భూమి కేటాయించారని, ఈ భూమిని ఇప్పుడు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం జర్నలిస్టుల ఆశలపై నీళ్లు చల్లడమేనని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పలుమార్లు హామీలిచ్చారని వారు గుర్తుచేశారు. సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సైతం పలు సందర్భాల్లో జర్నలిస్టులకు త్వరలో ఇళ్ల స్థలాలు అందిస్తామని ప్రకటించినప్పటికీ, ఆచరణలో మాత్రం ఎలాంటి పురోగతి కనిపించడం లేదని విమర్శించారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులు నేటికీ సొంత ఇంటి స్థలం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొనడం బాధాకరమని అన్నారు. గత ప్రభుత్వ హయాంలోనూ జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే తరహాలో వ్యవహరించకూడదని వారు హితవు పలికారు.ఇప్పటికైనా ప్రభుత్వం ప్రకటనలకు, హామీలకే పరిమితం కాకుండా ప్రత్యేక ప్రభుత్వ ఉత్తర్వులు (జీవో) జారీ చేసి అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. నిజాంపేటలో జేఎన్‌జే సొసైటీకి కేటాయించిన భూమి విషయంలోనూ ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకొని సభ్యులకు న్యాయం చేయాలని వారు కోరారు.లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులను సమీకరించి చైతన్య యాత్రలు నిర్వహించడంతో పాటు ఇళ్ల స్థలాల సాధన కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని మామిడి సోమయ్య, తన్నీరు శ్రీనివాస్‌లు హెచ్చరించారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలి

*** జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



ప్రజాస్ఫూర్తి,ఖమ్మం జిల్లా: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు.శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ 2026 షెడ్యూల్‌ను భారత ఎన్నికల సంఘం సవరించిందని కలెక్టర్ తెలిపారు. సవరించిన షెడ్యూల్ ప్రకారం నోటీసుల పరిష్కారం, విచారణలు, అభ్యంతరాల పరిశీలన ప్రక్రియను నవంబర్ 26వ తేదీలోగా పూర్తి చేయాలని, నవంబర్ 30వ తేదీన తుది ఎస్ఐఆర్ ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు తెలిపారు.ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం 1,75,841 నోటీసులు జారీ చేయగా, వాటిలో 1,75,629 నోటీసులను ఓటర్లకు అందజేశామని కలెక్టర్ వివరించారు. మొత్తం 1,75,275 మంది ఓటర్ల విచారణ పూర్తయిందని, వీరిలో 1,74,838 మందిని తుది జాబితాలో అర్హులైన ఓటర్లుగా చేర్చేందుకు క్లియరెన్స్ ఇచ్చినట్లు తెలిపారు. వివిధ కారణాల వల్ల 1,006 మంది ఓటర్లు అర్హులు కాదని గుర్తించినట్లు పేర్కొన్నారు. ఫారం 6, ఫారం 7, ఫారం 8 లకు సంబంధించి మొత్తం 3,080 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని నిర్ణీత గడువులోగా పరిష్కరిస్తామని తెలిపారు.వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకునేందుకు అర్హులైన పట్టభద్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.గత 2024 ఎన్నికల సమయంలో ఖమ్మం జిల్లా నుంచి మొత్తం 83,879 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదయ్యారని, ప్రస్తుత నమోదు ప్రక్రియలో ఇప్పటివరకు 73,898 దరఖాస్తులు అందాయని కలెక్టర్ తెలిపారు. గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి నమోదును మరింత పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. 2023 అక్టోబర్ 31 నాటికి డిగ్రీ పూర్తి చేసిన అర్హులైన పట్టభద్రులు ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. 25 నుంచి 40 సంవత్సరాల వయస్సు గల పట్టభద్రులను గుర్తించి, ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహిస్తున్నారని తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు జాబితా ముసాయిదాను నవంబర్ 25, 2026న ప్రచురించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ముసాయిదా జాబితాపై డిసెంబర్ 10, 2026వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలు సమర్పించవచ్చని పేర్కొన్నారు. డిసెంబర్ 25, 2026లోగా వాటిని పరిష్కరించి, డిసెంబర్ 30, 2026న తుది పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు వివరించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పీ. శ్రీజ, ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, డిటి అన్సారీ, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి బెల్లం వేణుగోపాల్, బీజేపీ పార్టీ ప్రతినిధి వి. రాజేష్, బిఆర్ఎస్వి ప్రతినిధి ఎల్. సురేష్ బాబు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టీఆర్ కృష్ణప్రసాద్, బీఎస్పీ పార్టీ ప్రతినిధి వేల్పుల రాజయ్య, ఐఎన్‌సి పార్టీ ప్రతినిధి అన్నెం గోపాల్ రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక మాధ్యమాలు, ఇంటర్నెట్ వినియోగంలో అప్రమత్తంగా ఉండాలి



ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా: బాలల హక్కుల పరిరక్షణ, బాలలపై లైంగిక నేరాల నివారణపై విద్యార్థుల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ,తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ *'సురక్షిత్ బచ్పన్ అభియాన్'*లో భాగంగా జిల్లాలోని పలు పాఠశాలల్లో న్యాయ అవగాహన శిబిరాలు నిర్వహించారు. 2026 అక్టోబర్ 26 నుంచి 31 వరకు నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఖమ్మం యూనిట్‌కు చెందిన న్యాయాధికారులు పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు బాలలపై లైంగిక నేరాల నుంచి రక్షణ చట్టం, 2012 (ఫోక్స్ యాక్ట్)పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన సివిల్ జడ్జి కె. జ్యోతిర్మయి, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి బి. రజిని, మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎ.ప్రవీణ్,నాలుగవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి బి. నాగలక్ష్మి వివిధ పాఠశాలల్లో న్యాయ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి. దేవి మనస కూడా ఈ కార్యక్రమంలో భాగంగా బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోక్సో చట్టంలోని ముఖ్యమైన నిబంధనలు, బాలల హక్కులు, వ్యక్తిగత భద్రత, లైంగిక వేధింపులను గుర్తించడం, వాటి నుంచి రక్షణ పొందేందుకు అందుబాటులో ఉన్న చట్టపరమైన మార్గాల గురించి వివరించారు. ఎవరైనా అనుచితంగా ప్రవర్తించినప్పుడు భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. సామాజిక మాధ్యమాలు, ఇంటర్నెట్ వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని కూడా విద్యార్థులకు వివరించారు. పి. దేవి మనస మాట్లాడుతూ, బాలలపై నేరాలను నిరోధించడంలో చట్టాలపై అవగాహన కీలకమని, ప్రతి బాలుడు, బాలిక తమ హక్కులను తెలుసుకుని సురక్షిత వాతావరణంలో విద్యను అభ్యసించేలా చూడటం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. బాలల రక్షణకు సంబంధించిన సమస్యలు ఎదురైనప్పుడు న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించి అవసరమైన న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు. 'సురక్షిత్ బచ్పన్ అభియాన్' ద్వారా పాఠశాల స్థాయిలోనే బాలలకు చట్టపరమైన అవగాహన కల్పిస్తూ, బాలలపై నేరాల నివారణకు అవసరమైన చైతన్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు నిర్వహించారు.

రైలు కిందపడి యువతి ఆత్మహత్య

జనగామ,ప్రజాస్ఫూర్తి : జిల్లాలో విషాద ఘటన చోటుచేసుకుంది. కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం శేషగిరి నగర్ కాలనీకి చెందిన కుంటి శ్రావణి (24) రైలు కిందపడి మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం



ప్రేమ వ్యవహారం, అనారోగ్య సమస్యలు, వివాహానికి కుటుంబ సభ్యులు అంగీకరించకపోవడంతో మనస్తాపానికి గురైనట్లు ప్రాథమిక సమాచారం. ఘటన పై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నీటి వనరులను పొదుపుగా వాడుకోవాలి

- ఎల్ నినో ప్రభావం - తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు

- సర్పంచ్ కైరంకొండ స్వప్న అశోక్



చౌటుప్పల్,ప్రజాస్ఫూర్తి:నీటిని వృధా చేయకుండా.. అందుబాటులో ఉన్ననీటి వనరులను పొదుపుగా వాడుకోవాలని సర్పంచ్ కైరంకొండ స్వప్న అశోక్ అన్నారు. చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలో ఎల్ నినో ప్రభావం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. నీటి వృధాను అరికట్టాలని, నీటి వనరులను వినియోగాన్ని తగ్గించాలని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఎల్ నినో ప్రభావంతో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలను వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కైరంకొండ స్వప్న అశోక్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం తీవ్ర రూపం దాల్చనుందని,రాబోయే ఎండాకాలం వరకు భూగర్భ జలాలు అడుగంటి, నీటిలభ్యత తగ్గే అవకాశం ఉందన్నారు. దీంతో నీటి వినియోగం,విద్యుత్ వినియోగం తగ్గించే ప్రయత్నం చేయాలన్నారు. ప్రతి ఇంటిలో నీటి వృథాను అరికట్టాలని, ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలన్నారు.పరిశుభ్రతతో పాటు,ఎల్ నినో ప్రభావం వల్ల ఏర్పడే నీటి ఎద్దడిని తట్టుకునేలా వనరులను పొదుపుగా వాడుకోవాలని సూచించారు. గాలి, నీరు, భూమిని రక్షించుకోవాల్సిన బాధ్యత మనపైనే ఉందని, భవిష్యత్ తరాలకు ఈ స్వచ్ఛ సంపదను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీలత, ఎంపీవో చంద్రశేఖర్, ఏపీవో ఈశ్వరయ్య, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ విశాల్, పశువైద్యాధికారి శ్రీధర్ రెడ్డి, ఆర్ఐ రాందెడ్డి, ఏఈవో ఉమామహేశ్వరి, సిసి కల్పన, పావని, ఉప సర్పంచ్ జిల్లా పవన్, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, వీఆర్ఏ నాగరాజు, సునీత, రాణి, రాజమణి, ప్రణతి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టాలి

*** సైబరాబాద్ ట్రాఫిక్ డీసీపీ-2 శేషాద్రిని రెడ్డి**



కూకట్ పల్లి,ప్రజా స్ఫూర్తి: ట్రాఫిక్ నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టాలని, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సైబరాబాద్ ట్రాఫిక్ డీసీపీ 2 శేషాద్రిని రెడ్డి అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, నిర్వహణ, రికార్డులు, అధికారుల పనితీరు, ట్రాఫిక్ విధుల అమలు తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సిబ్బంది పనితీరును సమీక్షిస్తూ విధుల నిర్వహణలో క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేయాలని సూచించారు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను నియంత్రించడంతో పాటు రహదారులపై వాహనాల రాకపోకలు సజావుగా సాగేలా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీసీపీ ట్రాఫిక్ 2 వీరన్న, కూకట్‌పల్లి ట్రాఫిక్ ఏసీపీ గిరిప్రసాద్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐ తిమ్మప్పతో పాటు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నారాయణ స్కూల్స్ ప్రీమియర్ గేమ్స్ ప్రారంభం

ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ ఆసక్తి చూపుతూ ప్రతిభ చాటాలని ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు కే. అనుష, రవితేజ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంఎస్‌కే ప్రసాద్ క్రికెట్ స్టేడియంలో నారాయణ ప్రీమియర్ గేమ్స్‌ను వారు ప్రారంభించారు. ఈ పోటీల్లో కబడ్డీ, ఖోఖో, రన్నింగ్, చెస్, క్యారమ్స్ తదితర క్రీడల్లో ఉమ్మడి నల్గొండ జిల్లా కు చెందిన 8 టీములు పాల్గొన్నాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదలను పెంపొందిస్తాయని తెలిపారు. అనంతరం విజేతలకు మెమెంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో నారాయణ స్కూల్స్ జీఎం గోపాల్ రెడ్డి, డీజీఎం రమణ రెడ్డి, ఏజీఎం రమేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ నవనీత, హరిత, సంజీవ్ కుమార్, నరేష్, దివ్య, సైదులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

క్లాక్ టవర్ సెంటర్ సుందరీకరణకు రూ.197.44 కోట్లు

*** సుందరీకరణ నమూనాను ఆవిష్కరించిన మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి**



నల్లగొండ, ప్రజాస్ఫూర్తి : నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని క్లాక్ టవర్ సెంటర్ సుందరీకరణకు ప్రభుత్వం రూ.197.44 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ నిధులతో క్లాక్ టవర్ సెంటర్ ను ఆధునిక హంగులతో అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. శనివారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని తన చాంబర్ లో క్లాక్ టవర్ సెంటర్ సుందరీకరణ నమూనా మోడల్ ను డిప్యూటీ మేయర్ మహమ్మద్ అఫ్రోజ్ అలీ అమేర్, కార్పొరేట్లలతో కలిసి ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ క్లాక్ టవర్ సెంటర్ సుందరీకరణకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం నల్లగొండ నగర అభివృద్ధిలో కీలక ముందడుగని పేర్కొన్నారు. కార్పొరేషన్ కు మరింత ఆధునిక రూపాన్ని తీసుకురావడానికి ఈ ప్రాజెక్టు మరింత దోహదపడుతుందని తెలిపారు.స్మార్ట్ సిటీలో భాగంగా పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్ సుందరీకరణకు రూ.197.44 కోట్లు మంజూరైనట్లు వివరించారు.ఈ ప్రాజెక్టులో భాగంగా షాపింగ్ కాంప్లెక్స్ ను అభివృద్ధి చేయడం ద్వారా వాణిజ్య కార్యకర్తలకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని,నగర ప్రజలకు మెరుగైన షాపింగ్ సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.క్లాక్ టవర్ సెంటర్ అభివృద్ధిలో భాగంగా మల్టీప్లెక్స్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని ప్రణాళిక రూపొందించామని, దీనివల్ల నగర ప్రజలకు వినోద సౌకర్యాలు మరింత చేరువవుతాయని అన్నారు.నల్లగొండ నగరాన్ని అన్నిరంగాలలో అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యమని,ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుంటూ నగర అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు.ఇప్పటికే నల్లగొండ పట్టణంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారం కోట్లాది రూపాయలతో ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఇటీవలనే పానగల్ ఛాయా సోమేశ్వరాలయ అభివృద్ధికి రూ.20 కోట్లు, సాగర్ రోడ్డులో వైయస్సార్ విగ్రహం నుంచి చర్ల గౌరారం రోడ్డు వరకు ఆరులైన్ల రోడ్డు విస్తరణకు రూ.20 కోట్లు మంజూరయ్యాయని పేర్కొన్నారు.అదేవిధంగా 100 కోట్లతో నల్లగొండ పట్టణంలో సయ్యద్ లతీపుల్ల ఖాద్రి గుట్ట, బ్రహ్మంగారి గుట్టలకు ఘాట్ రోడ్లను నిర్మించడం జరుగుతుందని పేర్కొన్నారు. దీంతో నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.స్మార్ట్ సిటీలో భాగంగా నల్లగొండ కార్పొరేషన్ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి నల్గొండ మున్సిపల్ పాలకవర్గం, పట్టణ ప్రజల తరపున మేయర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ వంశీకృష్ణ, కార్పొరేటర్లు కేసాని వేణుగోపాల్ రెడ్డి,గుమ్ముల జానకి మోహన్ రెడ్డి, ఇబ్రహీం,ఆలకుంట్ల నాగరాజు, అబ్బగోని కవితా రమేష్ గౌడ్, బొజ్జ శంకర్, ఏదుళ్ళ శ్రీధర్ రెడ్డి, ఇటికాల మంగమ్మ శ్రీనివాస్, పెరిక స్వాతి , ఆలకుంట్ల ఝాన్సీ,అల్లి సుభాష్ యాదవ్, రేగట్టే అండాలు, పున్న జ్ఞానేశ్వరి, పాలకూరి సుమలత, గోగుల గణేష్, వజ్జ సంతోషిని, గుండెబోయిన పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న గవర్నర్ దంపతులు



భువనగిరి, ప్రజాస్ఫూర్తి:శ్రీ జనార్ధనానంద సరస్వతి స్వామి సంస్కృతి ట్రస్ట్ ఆధ్వర్యంలో అక్టోబర్ 28 నుంచి యాదగిరిగుట్ట దేవస్థానంలో నిర్వహిస్తున్న తెలంగాణ వేద విద్వన్మహాసభలకు శనివారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల హాజరయ్యారు.ఈ సందర్భంగా యాదగిరి గుట్టపై ఉన్న అతిథి గృహం వద్దకు చేరుకున్న రాష్ట్ర గవర్నర్ కు మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్, వారి సతీమణి జానకి శుక్లా లు శ్రీ లక్ష్మీనరసింహస్వామివారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం అర్చకులు వేదమంత్రాలతో వేదాశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి భవానీ శంకర్ శ్రీ స్వామివారి జ్ఞాపిక, ప్రసాదాలను గవర్నర్ కి అందజేశారు. అనంతరం దేవస్థానం రూపొందించిన 2027 నూతన వార్షిక క్యాలెండరు గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ఆవిష్కరించారు.కార్యక్రమంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం దాన కిషోర్,దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి భవానీ శంకర్, జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్, యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డు సభ్యులు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

: మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిర్



భువనగిరి,ప్రజాస్ఫూర్తి: పేదల సంక్షేమం, దేశ ఆర్థికాభివృద్ధి కోసం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఎన్నో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టి దేశ ప్రగతికి పునాది వేశారని బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్, 23వ వార్డు కౌన్సిలర్ బర్రె పూజిత జహంగీర్ అన్నారు. ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా భువనగిరి పట్టణంలోని 23వ వార్డులో కాంగ్రెస్ నాయకులతో కలిసి వారు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బ్యాంకుల జాతీయకరణ, రాజభరణాల రద్దు, భూ సంస్కరణలు, 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం ద్వారా , పేదల అభ్యున్నతికి కూడు గూడు బట్ట ఇచ్చి పేదరిక నిర్మూలన కోసం కృషి చేశారని కొనియాడారు. 'గరీబీ హటావో' నినాదంతో పేదరిక నిర్మూలనకు, హరిత విప్లవంతో వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యులు బండారు రవివర్ధన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపి బాబు, భూష పాక ఈశ్వర్ బాబు, గోపి రాజు, భూషపాక రవి, బర్రె క్రాంతి మహిళలు పాల్గొని నివాళులర్పించారు.

గడ్డిపల్లి మోడల్ స్కూల్ లో నిరసన కార్యక్రమం



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి. మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో గల మోడల్ స్కూల్ లో జాక్ ఇచ్చిన పిలుపు మేరకు గడ్డిపల్లి మోడల్ స్కూల్లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. 13 సంవత్సరాల క్రితం ఏర్పడిన మోడల్ స్కూల్లో సమస్యలు ఇంతవరకు పరిష్కారం కాలేదు. ప్రధాన సమస్యలు . మోడల్ స్కూల్ ను విద్యాశాఖ లో విలీనం చేసి, 010 ద్వారా వేతనాలు ఇవ్వాలి ఇంటర్మీడియట్ బోధిస్తున్న పి. జి.టి లను జూనియర్ లెక్చరర్ గా ప్రమోషన్ కల్పించి,వేతన సవరణ చేయాలి.డి.ఎ. ఏరియర్ లు ఇవ్వాలి. టిజిటి లకు నోషనల్ ఇవ్వాలి. చనిపోయిన ఉపాధ్యాయ కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టి,సీపీఎస్ డెత్ గ్రాట్యుటీ ఇవ్వాలి. హెల్త్ కార్డ్ ఇవ్వాలి. హెచ్ బి టి, అవుట్సోర్సింగ్ వారికి వేతన సవరణ చెయ్యాలి. ఎఫ్ఎసీ ప్రిన్సిపాల్ కి అలవెన్సులు కల్పించాలి. అనే అంశాలపై ప్రతి మోడల్ స్కూల్ లో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ నాగరాజు, శైలజ, డాక్టర్. కందుల శివకృష్ణ,డాక్టర్ శ్రవణ్ కుమార్, దామ్లూ, శాంతి ప్రియ, చిన బాలయ్య, మల్లికార్జున్ రెడ్డి అక్బర్,అనిల్ నవాబ్,భూలక్ష్మి ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మినీ స్టేడియంలో జిల్లా స్థాయి యువజనోత్సవాలు

*** నవంబర్ 5న పోటీలు.. 15–29 ఏళ్ల యువతకు అవకాశం.**

జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా కేంద్రం లోని మినీ స్టేడియంలో నవంబర్ 5న జిల్లా స్థాయి యువజనోత్సవాలు నిర్వ హించనున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి ఎన్.ఎల్. నరసింహారావు తెలి పారు. జానపద నృత్యం,జానపద గీతం, చిత్రలేఖనం, కవితా రచన విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నా రు. 15 నుంచి 29 ఏళ్ల యువతీ యువ కులు, విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు. ఆసక్తి గలవారు నవంబర్ 3లోపు 918 2552593 వాట్సాప్ నంబర్ లేదా dys ojn@gmail.com ద్వారా పేర్లు నమో దు చేసుకోవాలని సూచించారు. ఉద యం 9 గంటలకు రిపోర్టింగ్ చేయాలని, జిల్లా స్థాయిలో విజేతలు రాష్ట్ర, జాతీ య స్థాయి పోటీలకు ఎంపికవుతారని వెల్లడించారు. యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

చివరి గింజ వరకు కొనుగోలు.. ప్రభుత్వం బాధ్యత

: చౌటుప్పల్ మున్సిపాలిటీలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

*** చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వం బాధ్యతగా కొనుగోలు చేస్తుందని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, పిఎసిఎస్ చైర్మన్ ఈడ్దుల మస్తాన్ బాబులు అన్నారు. చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో శ్రీ హనుమాన్ రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం వారు ప్రారంభించారు. అదేవిధంగా చౌటుప్పల్ మున్సిపల్ పరిధి తాళ్ళసింగారంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. రైతులు తమ పండించిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్మాలన్నారు. తాలు లేకుండా ధాన్యాన్ని శుభ్రం చేసుకోవాలన్నారు. అకాల వర్షాలకు రైతులు ఇబ్బందులు పడకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ రకానికి రూ.2,461లు, బి గ్రేడ్ రకానికి రూ.2,441లు పొందాలని సూచించారు. అదేవిధంగా సన్న రకానికి ప్రభుత్వం రూ.500లు బోనస్ అందిస్తుందన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, చౌటుప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కౌన్సిలర్లు పోలేపల్లి లక్ష్మీ ముత్తయ్య, పల్లె లావణ్య సురేందర్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పర్నె శివారెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు గౌస్ ఖాన్, పబ్బు శ్రీకాంత్, పిఎసిఎస్ డైరెక్టర్లు బొబ్బిళ్ళ రాజేందర్, సుర్కంటి లక్ష్మమ్మ, ఎర్ర పెంటయ్య, మేకల దేవేందర్ రెడ్డి, మండల వ్యవసాయ శాఖ అధికారి ముత్యాల నాగరాజు, కోఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్టార్ కె సురేష్, నాయకులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహ గౌడ్, సుర్కంటి యాదిరెడ్డి, సుర్కంటి రాంరెడ్డి, గుత్త శ్రీధర్ రెడ్డి, చెన్నగోని అంజయ్య గౌడ్, ఏం సి కార్యదర్శి రవీందర్ రెడ్డి, పిఎసిఎస్ కార్యదర్శి రమేష్, ఏఈఓ కృష్ణ, రైతు ఉత్పత్తిదారుల సంస్థ చైర్మన్ శాగ రఘునంద్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు పేరాభవం, బీఆర్ఎస్‌కు ఆదరణ కరువు



*** ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీదే గెలుపు**

ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా భారతీయ జనతా పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ముఖ్య నాయకుల సమీక్షా సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు ప్రక్రియ మరియు పార్టీ కార్యాచరణపై ఈ సమావేశంలో నియోజకవర్గ ముఖ్య నాయకులతో విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని, ముఖ్యంగా బీజేపీ సానుభూతిపరులు, జాతీయవాదులందరినీ ఎమ్మెల్సీ ఓటర్లుగా అత్యధిక సంఖ్యలో నమోదు చేయించాలని నియోజకవర్గ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ దారుణంగా పడిపోయిందని విమర్శించారు. ప్రజలు కాంగ్రెస్ వైఖరిని గమనిస్తున్నారని, ఆ పార్టీకి భవిష్యత్తు లేదని స్పష్టం చేశారు. ప్రజాదరణ కోల్పోయిన ఆ పార్టీలకు బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, తెలంగాణలో ప్రత్యామ్నాయం కేవలం భారతీయ జనతా పార్టీ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. సమావేశ ప్రారంభానికి ముందు, భారతదేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి జయంతి (రాష్ట్రీయ ఏకతా దివస్) సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, చలమల నరసింహ, అలుగుబెల్లి సైదిరెడ్డి, తాళ్లపల్లి మధు, మాధవరపూ అనిల్, పందిరి రాంరెడ్డి, పేర్వాల లక్ష్మణరావు, రమావత్ మంగతా నాయక్ మరియు నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలి

: మాదం తిరుపతి



జనగామ, ప్రజాస్ఫూర్తి : పట్టణంలో నవంబర్ 25, 26 తేదీల్లో నిర్వహించనున్న యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సమావేశాలను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి మాదం తిరుపతి పిలుపునిచ్చారు.జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమాలకు కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు దోమతెరలు, దుప్పట్లు అందించాలని, విద్యారంగంలోని ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాల్లో విద్యేతర కార్యక్రమాల నిర్వహణపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాలోత్ రాజేష్ నాయక్, జిల్లా కార్యదర్శి యాకన్న రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

మంజూరైన బీసీ హాస్టల్‌ను ప్రారంభించాలని ఆర్డీవో కు వినతి



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మండల కేంద్రంలో మంజూరైన బీసీ విద్యార్థుల వసతి గృహాన్ని వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్డీవో శేఖర్ రెడ్డికి శనివారం వినతిపత్రం అందజేశారు. అంతకు ముందు ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కార్యదర్శి తీగుళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ విద్యార్థుల కోసం చౌటుప్పల్ మండల కేంద్రంలో హాస్టల్ మంజూరై మూడు నెలలు గడుస్తున్నా ప్రారంభించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కరోనా సమయంలో మూతపడిన హాస్టల్ మంజూరు చేసినట్లు కాగితాలపై చూపించడం కాకుండా, విద్యార్థులకు వసతి కల్పించి ఆచరణలో చూపించాలని అధికారులను డిమాండ్ చేశారు. ఆర్థిక పరిస్థితులు బాగాలేని తల్లిదండ్రులు తమ పిల్లల ప్రయాణ ఖర్చులను భరించలేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో బీసీ విద్యార్థుల వసతి గృహం ప్రారంభమైతే పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం హాస్టల్‌ను మంజూరు చేసి మూడు నెలలు గడుస్తున్నా అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించకపోవడం ప్రభుత్వ పరిపాలనా తీరును, అధికారుల నిర్లక్ష్యాన్ని స్పష్టంగా తెలియజేస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు స్పందించి బీసీ హాస్టల్‌ను వెంటనే ప్రారంభించి, అధికారులు స్పందించకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీవో శేఖర్ రెడ్డికి అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు బండారీ విక్రమ్, వరుణ్ తేజ్ సుర్వి అరవింద్, నాయకులు శివ, వంశీ, నితిన్, కళాశాల విద్యార్థులు తదితరులున్నారు.

దేశ సమైక్యతను సమగ్రతను కాపాడాలి

: జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్



ప్రజాస్ఫూర్తి,నల్లగొండ: దేశ సమైక్యతను, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. భారత ఉక్కుమనిషి ,తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 151 వ జయంతిని పురస్కరించుకొని శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన "జాతీయ ఐక్యత దినోత్సవానికి" ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ యువకుడిగా ఉన్నప్పటినుండే భారతదేశ స్వాతంత్రం కోసం కృషి చేశారని, దేశ సమైక్యతను, సమగ్రతను ప్రతి ఒక్కరు కాపాడేందుకు కృషి చేయాలని ఆయన పునరుద్ఘాటించారు. "రాష్ట్రీయ ఏక్తా దివస్" సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వారందరి చేత జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్,కార్యాలయ సిబ్బంది, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సింగరేణి ఉద్యోగి కేశవులకు ఘన సన్మానం

ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం :కొత్తగూడెం సింగరేణి కార్పొరేట్ వర్క్ షాప్ నందు పనిచేస్తూ రిటైర్డ్ అవుతున్నటువంటి కేశవుల దంపతులకు పూలు మొక్కను అందజేస్తూ శాలువ కప్పి ఘనంగా సన్మానించిన ప్రకృతి ప్రేమికుడు మొక్కల రాజశేఖర్ . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన సింగరేణి సంస్థకి అందించిన సేవలను కొనియాడుతూ ఆయన శేష జీవితం సుఖసంతోషాలతో కుటుంబ సమేతంగా ఆరోగ్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పరమేష్ యాదవ్ , శైలేష్ , శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

జనగామ లో ఘనంగా బీజేవైఎం జిల్లా కార్యవర్గ సమావేశం



జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా బీజేపీ కా ర్యాలయంలో బీజేవైఎం జిల్లా కార్యవ ర్గ సమావేశం ఘనంగా నిర్వహించారు.జిల్లా అధ్యక్షుడు ఎల్లబోయిన హరీష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమా వేశానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు సౌద రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పార్టీ బలోపేతంలో యువ మోర్చా కీలక పాత్ర పోషించాలని, క్రమశిక్షణతో బాధ్యతలు నిర్వహిస్తూ యువతను పార్టీ వైపు ఆకర్షించాలని సూచించారు.అనంతరం నూతన జిల్లా కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు.

సుందరగిరిలో ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..



చిగురుమామిడి,ప్రజాస్ఫూర్తి:కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో ఏఐటీయూసీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో 107వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గందె కొమురయ్య ఏఐటీయూసీ ఎర్రజెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్మికులకు, ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గందె కొమురయ్య, సీపీఐ నాయకులు ఎనగందుల రాజులు మాట్లాడుతూ కార్మిక వర్గ సంక్షేమం, హక్కుల సాధన కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మికులందరూ ఐక్యంగా ఉండి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ వర్ధిల్లాలి,కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి ఎనగందుల రాజు,మండల కౌన్సిల్ సభ్యులు తాళ్లపల్లి చంద్రయ్య,మాజీసింగిల్ విండో డైరెక్టర్ తాళ్లపల్లి తిరుపతి గారితో పాటు కార్మికులు జేరిపోతుల శ్రీనివాస్,మావురపు శ్రీనివాస్,గిరబోయిన సంపత్, పుట్ట మహేష్,గందె రాజయ్య తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

విప్లవాత్మక సంస్కరణలు చేపట్టిన ఉక్కుమహిళ ఇందిరాగాంధి



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం దేశం అనేక ఆర్థిక, సామాజిక, రాజకీయ విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఎన్నో సాహసోపేతమైన, చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుని దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశారని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని విద్యానగర్ కార్యాలయంలో నిర్వహించిన నివాళుల కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ పేదల సంక్షేమం, సామాజిక న్యాయం, దేశ ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా అనేక విప్లవాత్మక సంస్కరణలు చేపట్టారని తెలిపారు. పేదల అభ్యున్నతి కోసం 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని అమలు చేశారని, బ్యాంకుల జాతీయకరణ, రాజభరణాల రద్దు వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని పేర్కొన్నారు. భూ సంస్కరణల్లో భాగంగా భూ గరిష్ఠ పరిమితి చట్టాన్ని తీసుకువచ్చి భూమిలేని నిరుపేదలకు భూములు పంపిణీ చేశారని గుర్తుచేశారు. గరీబీ హటావో' నినాదంతో పేదరిక నిర్మూలనకు కృషి చేశారని, దేశంలో హరిత విప్లవానికి ప్రోత్సాహం అందించి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేశారని తెలిపారు. తన ధైర్యసాహసాలు, దృఢమైన నాయకత్వంతో భారతదేశ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన ఇందిరాగాంధీని దేశ ప్రజలు 'ఉక్కుమహిళ'గా కీర్తించారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

: ఎస్పీ రోహిత్ రాజు



ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు, యువతకు ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల సైబర్ నేరాలు, వాటి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. వాట్సాప్, ఎస్ఎంఎస్, సోషల్ మీడియా ద్వారా వచ్చే అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని, తెలియని వ్యక్తులు పంపే పీడీఎఫ్ ఫైల్స్‌ను డౌన్‌లోడ్ చేయవద్దని హెచ్చరించారు. తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయని చెప్పే నకిలీ పెట్టుబడి పథకాలు, ఆన్‌లైన్ ట్రేడింగ్ మోసాలు, డిజిటల్ అరెస్ట్ పేరుతో చేసే బెదిరింపులు, నకిలీ ఉద్యోగ ఆఫర్లు, లోన్ యాప్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ, సీఐలు నరేష్, జితేందర్, వెంకటేశ్వర్లు, యాసీన్, ఇంద్రసేనారెడ్డి, పోలీస్ అధికారులు, సైబర్ వారియర్స్, సిబ్బంది, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి



భూపాలపల్లి,(ప్రజా స్ఫూర్తి): సైబర్ నేరాలు, ఆన్‌లైన్ ఆర్థిక మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సూచించారు. సైబర్ నేరాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పోలీసులు టార్చ్‌లైట్లతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు సాగిన ర్యాలీలో ఎస్పీతో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నకిలీ లింకులు, ఫేక్ కాల్స్, ఉద్యోగాల పేరుతో మోసాలు, పెట్టుబడులపై అధిక లాభాల ఆశ చూపుతూ సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే కాల్స్, సందేశాలు, వాట్సాప్ లింకులను నమ్మవద్దని, ఓటీపీ, పిన్ నంబర్లు, బ్యాంకు ఖాతా వివరాలను ఎవరికీ వెల్లడించకూడదని సూచించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు. సైబర్ నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీ సంపత్ రావు, టౌన్ సీఐ శ్రీనివాస్, సైబర్ క్రైమ్ ఎస్సై శ్రీనివాస్, ఆర్ఎస్ఐ శివకుమార్, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

చిగురుమామిడిలో ఘనంగా మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ వర్ధంతి



చిగురుమామిడి, ప్రజాస్ఫూర్తి:మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత మాజీ తొలిప్రధానమంత్రి,ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరా గాంధీ 42వ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,సింగిల్ విండో చైర్మన్ చిట్టుమల్ల రవీందర్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఇందిరా గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు,మండల ప్రజాప్రతినిధులు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి బడుకోలు దేవేందర్ రెడ్డి,గ్రామ సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్, గోగురి మురారి రెడ్డి,ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షుడు పచ్చిమట్ల అజయ్ కుమార్ గౌడ్,డైరెక్టర్లు పోటు మల్లారెడ్డి, బొమ్మగాని పరశురాములు, తేలు వెంకన్న యాదవ్,పూల లచ్చిరెడ్డి, సిరవేణి సంపత్,గుడిసె మల్లికార్జున్ కుర్మ,గడ్డం అనిల్,సోషల్ మీడియా ఇన్చార్జి జిల్లెల్ల రమేష్, దోమ శ్రీనివాస్,బుర్ర శ్రీనివాస్, దోమ తిరుపతి రెడ్డి,దూ ల్మిట్ట నరసింహా రెడ్డి,జిల్లెల భగవాన్ ప్ర సా ద్,బెజ్జంకి జయంత్, సాయి,రాజిరెడ్డి,కార్యకర్తలు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

చిన్న ముల్కనూర్ గ్రామంలో విషాదం

* అభినయ మృతికి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య కన్నీటి నివాళి



చిగురుమామిడి,ప్రజాస్ఫూర్తి:కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల పరిధిలోని చిన్న ముల్కనూర్ గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన మకుటం రవి కుమార్తె మకుటం అభినయ(18) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ పరిస్థితి విషమించడంతో అకాల మృతి చెందింది.నిండు నూరేళ్ల భవిష్యత్తు ఉన్న యువతి,చదువుకుని ఉన్నత స్థాయికి ఎదుగుతుందనుకున్న తరుణంలో ఇలా చిన్న వయసులోనే అనారోగ్యంతో కన్నుమూయడం స్థానికంగా అందరినీ తీవ్రంగా కలచివేసింది.అభినయ మరణవార్త విన్న చిన్న ముల్కనూర్ గ్రామ ప్రజలు కన్నీటి పర్యంతమయ్యారు.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య శనివారం గ్రామానికి చేరుకుని మృతురాలి నివాసంలో ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అభినయ అకాల మృతి పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. కళ్లముందే తిరిగిన బిడ్డ లేదనే నిజాన్ని తట్టుకోలేక కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న తండ్రి రవిని, కుటుంబ సభ్యులను మామిడి అంజయ్య ఓదార్చారు.ఈ కష్టసమయంలో కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటూ, పార్టీ పరంగా తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని, ఎలాంటి అవసరమున్నా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాంబారి భారతవ్వ కొమురయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర తిరుపతి,ముఖ్య నాయకులు పెసరి రాజేశం,బరిగేల సదానందం,కయ్యం సారంగపాణి,పార్టీ వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ నివాళులు అర్పించారు.

వెల్ జర్ల గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



ప్రజాస్ఫూర్తి ,షాద్నగర్:ఫరూఖ్‌నగర్ మండలం వెల్ జర్ల గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆర్ బాబు నాయక్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అదేవిధంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ స్మార్ట్ రేషన్ కార్డులు మంజూరు చేస్తామని సర్పంచ్ ఆర్ బాబు నాయక్ తెలిపారు కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ దొడల వెంకటేష్ యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ పాత్లవత్ దాస్య నాయక్,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం నియోజక వర్గం చైర్మెన్ జాంగారి రవి,గ్రామ సీనియర్ నాయకులు, జాంగారి జంగయ్య,అనిమి గణేష్ గౌడ్,కటికేల తిరుపతి యాదవ్, కావాలి నర్సింహులు,మండల కాంగ్రెస్ జాయింట్ సేకరెట్రీ అనిమి అఖిల్ గౌడ్ ,వట్టెల మహేష్ యాదవ్, గ్రామ వార్డ్ సభ్యులు పవన్ ముదిరాజ్, రవి నాయక్, వొట్టెల ప్రవళిక మహేష్ యాదవ్, వడ్ల అనిత ఆచారి,దొడ్డి లక్ష్మీ రవీందర్, తుప్పరి రమేష్, పాత్లవత్ వెంకటయ్య నాయక్, కావాలి లక్ష్మయ్య,కేతవత్ లావణ్య దేవేందర్, తూప్పరి వనజ కుమార్,చందు నాయక్, గ్రామ పంచాయతీ కార్యదర్శి బాల మల్లేష్,గ్రామ జిపివో విష్ణు,గ్రామ నాయకులు,గ్రామ యువ నాయకులు ,గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ప్రజాస్ఫూర్తి, ఖమ్మంజిల్లా:ఖమ్మం నగరంలోని టి.ఎన్.జి.ఓస్ కళ్యాణ మండపంలో 40వ డివిజన్ అధ్యక్షుడు ఎస్.కె. జావిద్ సోదరి వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ వేడుకకు రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, అర్బన్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాగళ్ళ దీపక్ చౌదరి, సీనియర్ నాయకులు కమర్తపు మురళి, సాధు రమేష్ రెడ్డి, ఎం.డి. అషిఫ్, అజీమ్ తదితర ప్రముఖులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా ముగిసిన జిల్లాస్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం:భారత ప్రభుత్వ యువజన సర్వీసులు, క్రీడా మంత్రిత్వ శాఖ, మై భారత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీలో శనివారం ఘనంగా జిల్లాస్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి బి. అనూష, కళాశాల ప్రిన్సిపాల్ జగన్ మోహన్ రాజు, ఎన్ఎస్ఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ కామేశ్వర్ రావు, మేరా యువ భారత్ అధికారి ఎం.వెంకట్ రాంబాబు హాజరయ్యారు. తొలుత సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యువతలో ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, దేశాభివృద్ధి పట్ల అవగాహన పెంపొందించే లక్ష్యంతో జిల్లాస్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. యువతలో పార్లమెంటరీ వ్యవస్థ, రాజ్యాంగ విలువలు, పౌర బాధ్యతలు, దేశ నిర్మాణంలో యువత పాత్రపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్య అన్నారు. ఈ కార్యక్రమంలో 58 విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో బి. నవదీప్ రెడ్డి, జి. మేఘన, జి. పావని జిల్లాస్థాయిలో గెలుపొంది రాష్ట్రస్థాయికి ఎన్నికవ్వడం జరిగింది.

సబ్‌జైలు, బాల సదన్‌ను సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి శంకర శ్రీదేవి..

* ఖైదీలు, బాలికలకు చట్టాల పై అవగాహన కల్పించిన సివిల్ జడ్జి



జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శంకర శ్రీదేవి శనివారం జిల్లా సబ్‌జైలును సందర్శించి ఖైదీల సమస్య లను తెలుసుకున్నారు. ఖైదీల హక్కులు, పోక్సో చట్టం, మాదకద్రవ్యాల పై అవగాహన కల్పించారు. ఆర్థిక స్థోమత లేని ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు. అనంతరం బాల సదన్ బాలికల వసతిగృహాన్ని సందర్శించి పోక్సో చట్టం పై అవగాహన కల్పించారు. అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ఏదైనా సమస్య ఎదు రైతే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. కార్య క్రమంలో సబ్‌జైలు సూపరింటెండెంట్ కృష్ణకాంత్ పాల్గొన్నారు.

MOVIE TIME



సంజయ్ గుప్తా కన్నుమూత

బాలీవుడ్ దర్శకుడు సంజయ్ గుప్తా ప్రమాదవశాత్తూ కన్నుమూశారు. ఇంట్లోనే జారిపడిన ఆయన తలకు బలమైన గాయం తగలడంతో అధిక రక్తస్రావం కారణంగా శుక్రవారం తుదిశ్వాస విడిచారు. 1994లో రిలీజైన ఆతీష్ మూవీతో దర్శకుడిగా బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు సంజయ్ గుప్తా. సంజయ్ దత్ హీరోగా నటించిన ఈ మూవీ పెద్ద విజయాన్ని సాధించింది. దర్శకుడిగా సంజయ్ గుప్తాకు మంచి పేరు తీసుకొచ్చింది. ఆ తర్వాత ఖటౌట్ ఎట్ లోఖండ్‌వాలా, ఖటౌట్ ఎట్ వాదాలా, కాంటే, కాబిల్, ముంబై సాగా వంటి సినిమాలతో దర్శకుడిగా సత్తా చాటారు. 30 ఏళ్ల సినీ ప్రయాణంలో ఎక్కువగా అండర్ వరల్డ్ మాఫియా, గ్యాంగ్‌స్టర్, యాక్షన్ సినిమాలు చేశారు. దర్శకుడిగా చివరగా 2024లో ది మిరండా బ్రదర్స్ అనే సినిమాను తెరకెక్కించారు సంజయ్ గుప్తా. ఈ సినిమాలో టాలీవుడ్ నటుడు హర్షవర్ధన్ రాణే హీరోగా కనిపించారు.

అచ్చ తెలుగు అమ్మాయికి సుకుమార్ ఛాన్స్

రామ్‌చరణ్ ఆర్‌సీ 17లో హీరోయిన్ ఫిక్స్

రంగస్థలం బ్లాక్‌బస్టర్ తర్వాత మెగాపవర్ స్టార్ రామ్‌చరణ్, డైరెక్టర్ సుకుమార్ కాంబినేషన్‌లో మరో సినిమా రాబోతుంది. అఫీషియల్‌గా లాంఛ్ కాకముందే ఈ సినిమాపై టాలీవుడ్‌లో భారీగా అంచనాలు ఏర్పడ్డాయి. రామ్‌చరణ్ హీరోగా నటిస్తోన్న 17వ మూవీ ఇది. నవంబర్ 1న హైదరాబాద్‌లో ఈ పాన్ ఇండియన్ మూవీ పూజా కార్యక్రమాలను నిర్వహించబోతున్నారు.

అచ్చ తెలుగు అమ్మాయి...

ఆర్‌సీ 17లో హీరోయిన్ విషయంలో అభిమానులకు అదిరిపోయే సర్‌ప్రైజ్ ఇచ్చారు దర్శకుడు సుకుమార్. తాను దర్శకత్వం వహిస్తోన్న సినిమాలో ఫస్ట్ టైమ్ ఓ అచ్చ తెలుగు అమ్మాయి సాత్విక వీనవల్లి హీరోయిన్‌గా సెలెక్ట్ చేశారు. ఆర్‌సీ 17లో కథానాయికగా మొన్నటివరకు సారా అర్జున్ పేరు ప్రముఖంగా వినిపించింది. ఆమెతో పాటు అనీత్ పడ్డా, మమితాబైజు పేర్లు కూడా తెరపైకి వచ్చాయి.





క్రికెటర్ ఆత్మగా మారితే..

కయదు లోహర్ హీరోయిన్‌గా నటించిన మలయాళ మూవీ ఐ యామ్ గేమ్.. నవంబర్ 6న జియో హాట్‌స్టార్‌లో రిలీజ్ కాబోతుంది. ఫాంటసీ యాక్షన్ మూవీగా తెరకెక్కిన ఐ యామ్ గేమ్ సినిమాలో దుల్కర్ సల్మాన్ హీరోగా నటించాడు. క్రికెటర్ ఆత్మగా మారితే దాని పర్యవసానాలు ఎలా ఉంటాయన్నదే సినిమా కథ. డాన్ జాన్ కోటీశ్వరుడు. గ్యాబ్లింగ్, క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతూ జల్సాలు చేస్తుంటాడు. ఓ సారి గ్యాంబ్లింగ్ ముఠా సభ్యులను కొట్టి పారిపోతుండగా డాన్ జాన్ కారుకు యాక్సిడెంట్ అవుతుంది. కుడిచేతిని కోల్పోతాడు. విక్కీ అనే క్రికెటర్ చేతిని డాన్ జాన్‌కు అమర్చుతారు డాక్టర్లు. అప్పటి నుంచి కుడిచేయి డాన్ మాట వినడం మానేస్తుంది. ఆ తర్వాత ఏం జరిగిందన్నదే ఐ యామ్ గేమ్ కథ.

జంగాలో హీరోగా బిగ్ బాస్ కంటెస్టెంట్



ప్రస్తుతం స్టార్ మాతో పాటు జియో హాట్‌స్టార్‌లో టెలికాస్ట్ అవుతోన్న బిగ్‌బాస్ తెలుగు సీజన్ 10లో కంటెస్టెంట్‌గా కొనసాగుతోన్నాడు త్రిగుణ్. టాస్కుల్లో ఆదరగొడుతోన్నాడు. డామినేటింగ్, అటాకింగ్ ఆటతీరుతో ప్రస్తుతం స్ట్రాంగ్ కంటెస్టెంట్‌గా పేరుతెచ్చుకున్నా డు త్రిగుణ్ . ఎనిమిదో వారంలో బిగ్‌బాస్ హౌజ్ కెప్టెన్‌గా కూడా మారాడు. త్రిగుణ్ ఫైనల్ చేరే అవకాశం ఉందంటూ ప్రచారం జరు గుతోంది.

జంగా ఫస్ట్‌లుక్...

కాగా బిగ్‌బాస్‌లోకి ఎంట్రీ ఇవ్వకముందు జంగా పేరుతో త్రిగుణ్ ఓ తెలుగు సినిమా చేశాడు. యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోన్న ఈ మూవీ నుంచి శనివారం అతడి ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో రా అండ్ రస్టిక్‌గా ఈ బిగ్‌బాస్ కంటెస్టెంట్ కనిపిస్తున్నాడు.



634 కోట్ల స్కామ్ నాకు సంబంధం లేదు

డీఎంకే ప్రభుత్వ హయాంలో జరిగిన 634 కోట్ల స్కామ్‌తో టీవీ నటి జనని అశోక్‌కుమార్‌కు సంబంధం ఉన్నట్లుగా కొన్నాళ్లుగా రూమర్లు వినిపిస్తున్నాయి. ఈ పుకార్లపై జనని అశోక్ స్పందించారు. ఈ మేరకు శనివారం ఓ లేఖను విడుదల చేశారు. తనకు ఆ స్కామ్ తో ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. ఉద్యోగాల భర్తీ పేరుతో డీఎంకే సీనియర్ నేత, మాజీ మంత్రి కేఎన్ నెహ్రూ అక్రమాలకు పాల్పడినట్లు అవినీతి నిరోధక శాఖ ఆరోపణలు చేసింది. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ పేరుతో ఒక్కో వ్యక్తి నుంచి 25 నుంచి 35 లక్షల వరకు నెహ్రూ లంచం స్వీకరించినట్లు ఈడీ అధికారులు ఆరోపించారు. 634 కోట్ల భారీ స్కామ్‌కు పాల్పడినట్లు వెల్లడించారు. ఆ డబ్బును తమిళ టీవీ, సినిమా ఆర్టిస్టుల అకౌంట్‌లోకి ట్రాన్స్‌ఫర్ చేసినట్లు తెలిపారు.



గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా వారం ముందుగానే దివాళీ వేడుకలను జరుపుకుంది. అమెరికా లాస్ ఏంజెల్స్ లోని తన నివాసంలో సన్నిహితులు, హాలీవుడ్ ప్రముఖులకు దివాళీ పార్టీ ఇచ్చింది ప్రియాంక చోప్రా. సంప్రదాయం, ఆధునికత కలబోతగా జరిగిన ఈ సంబురంలో హాలీవుడ్ సెలిబ్రిటీలు ప్రత్యేక వస్త్రధారణలో మెరిశారు.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.